# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 7, మే 2026 | 16 పేజీలు






వెయ్యి కార్లు... 250 బస్సుల్లో

# జన సమీకరణ

- మోదీ సభకు కరీంనగర్ నుంచి అత్యధిక సంఖ్యలో జనం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులతో మంతనాలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 10న సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చుట్టు పక్కల జిల్లాల నుండి భారీ ఎత్తున జనాన్ని సమీకరించే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. గత నాలుగు రోజులుగా కరీంనగర్ లోనే మకాం వేసి ఇతర కార్యక్రమాలను పక్కనపెట్టి పార్టీ నేతలతో జన సమీకరణపై సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.

2లో

## తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం : మంత్రి శ్రీధర్ బాబు



మంథని ప్రభాతవార్త : అకాల వర్షాలకు తడిసినా వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథని మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు.

2లో

# పల్లెల్లో మత్తు సామ్రాజ్యం

2లో




- జగిత్యాల రూరల్‌లో అడ్డూ అదుపు లేని బెల్టు దందా
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- చితికిపోతున్న నిరుపేద కుటుంబాలు
- మత్తులో తూలుతున్న పల్లె భవిష్యత్తు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని పల్లెలు ఇప్పుడు మత్తు సామంతుల కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. ఊరి చివరన ఉండే పొలాల గట్ల కంటే, ఊరి నడిబొడ్డున వెలిసిన ఖిబెల్టుఖి కోటలే ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. కిరాణా కొట్టులో కారం పొడి దొరకకపోయినా, కిక్కు ఇచ్చే సీసా మాత్రం ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటోంది. ఒకప్పుడు ప్రశాంతతకు, ఆప్యాయతకు మారుపేరుగా నిలిచిన గ్రామాలు, నేడు అక్రమ మద్యం విక్రయాలతో అట్టుడుకుతున్నాయి నిబంధ నల ప్రకారం మద్యం విక్రయాలు కేవలం లైసెన్స్ పొందిన దుకాణాల్లో, ప్రభుత్వం నిర్ణయించిన సమయాల్లో మాత్రమే జరగాలి కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ప్రతి గల్లీలోనూ ఒక బెల్టు షాపు వెలిసి, నిత్యావసర సరుకులు అమ్మే కిరాణా కొట్టు నుంచి చిన్నపాటి హోటళ్ల వరకు ప్రతి చోటా మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయి.
















# పల్లెల్లో మత్తు సామ్రాజ్యం

**జగిత్యాల రూరల్‌లో అడ్డూఅదుపు లేని బెల్టు దందా**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు**

**చితికిపోతున్న నిరుపేద కుటుంబాలు**

**మత్తులో తూలుతున్న పల్లె భవిష్యత్తు**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని పల్లెలు ఇప్పుడు మత్తు సామంతుల కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి.ఊరి చివరన ఉండే పొలాల గట్ల కంటే, ఊరి నడిబొడ్డున వెలిసిన ఖిబెల్టుఖి కోటలే ఎక్కువగా దర్శనమిస్తున్నాయి.కిరాణా కొట్టులో కారం పొడి దొరకకపోయినా, కిక్కు ఇచ్చే సీసా మాత్రం ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటోంది. ఒకప్పుడు ప్రశాంతతకు,ఆప్యాయతకు మారుపేరుగా నిలిచిన గ్రామాలు, నేడు అక్రమ మద్యం విక్రయాలతో అట్టుడుకుతున్నాయి నిబంధ నల ప్రకారం మద్యం విక్రయాలు కేవలం లైసెన్స్ పొందిన దుకాణాల్లో, ప్రభుత్వం నిర్ణయించిన సమయాల్లో మాత్రమే జరగాలి కానీ,క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది.ప్రతి గల్లీలోనూ ఒక బెల్టు షాపు వెలిసి, నిత్యావసర సరుకులు అమ్మే కిరాణా కొట్టు నుంచి చిన్నపాటి హోటళ్ల వరకు ప్రతి చోటా మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలు ఎన్ని ఉన్నా,అక్రమ విక్రయాలను అరికట్టడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి ఎక్సైజ్ శాఖ అధికారులు అప్పుడప్పుడు వచ్చి వెళ్తున్నా,అది కేవలం కంటితుడుపు చర్యగానే కనిపిస్తోంది. అధికారుల కళ్ళు మూతపడటం అక్రమ వ్యాపారుల జేబులు నిండటం ఒకేసారి జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది.ముఖ్యంగా మండలంలోని ప్రధాన రహదారుల వెంబడి ఉన్న దాబాలు మందుబాబులకు అడ్డాలుగా మారాయి.నిబంధనల ప్రకారం దాబాల్లో కేవలం భోజన సౌకర్యం మాత్రమే ఉండాలి.కానీ,అక్కడ యజమానులు బహిరంగంగానే మద్యం సరఫరా చేస్తూ,సిట్టింగ్ పేరుతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.పగలు,రాత్రి అనే తేడా లేకుండా ఇక్కడ సాగుతున్న విచ్చలవిడి విక్రయాలు స్థానికులను బెంబేలెత్తిస్తున్నాయి.ఈ దాబాల వద్ద మద్యం మత్తులో రోడ్లపైకి వస్తున్న వాహనదారుల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో ఆ దారి గుండా వెళ్లే మహిళలు, వృద్ధులు తీవ్ర అభద్రతా భావానికి గురవుతున్నారు.ఎక్సైజ్ అధికారులు అప్పుడప్పుడు నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుకుం టున్నారే తప్ప,ఈ అక్రమ కేంద్రాలను శాశ్వతంగా మూసివేయడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. క్షేత్రస్థాయిలో తనిఖీలు లేకపోవడం వల్లే ఈ అక్రమ నిర్వాహకులు భయం లేకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.తెల్లవారుజాము నుంచే బెల్టు షాపులు తెరుచుకుంటుం డటంతో, పనులకు వెళ్లే కూలీలు,యువత మద్యానికి బానిసలవుతున్నారు. కష్టపడి సంపాదించిన సొమ్మంతా మద్యానికే తగలేస్తుండటంతో నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. మద్యం మత్తులో గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం గొడవలు,ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి.కిరాణా షాపుల్లో మద్యం విక్రయించడం వల్ల చిన్న పిల్లలపై కూడా దీని ప్రభావం పడుతోంది.ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ యం త్రాంగం చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్య మేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారుల ఉదాసీనతే ఈ అక్రమ వ్యాపారులకు వరంగా మారింది. అధికారుల అలసత్వం వల్ల పల్లెల్లో సామాజిక వాతావరణం పూర్తిగా దెబ్బతింటోంది. విద్యార్థులు కూడా ఈ వ్యసనాల వైపు ఆకర్షితులవుతుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం.మరోవైపు, మద్యం బాటిళ్లపై నిర్ణీత ధర కంటే అదనంగా వసూలు చేస్తూ సామాన్యులను నిలువునా దోచుకుంటున్నారు. వైన్ షాపుల నుంచి తక్కువ ధరకు మద్యం సేకరించి,గ్రామాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారు.అధికారుల తనిఖీలు ఉన్నప్పుడు ముందస్తు సమాచారంతో షాపులు మూసివేసి,అధికారులు వెళ్లగానే మళ్ళీ యథావిధిగా విక్రయాలు సాగించడం వెనుక పెద్ద నెట్‌వర్క్ నడుస్తోంది.ఈ దోపిడీని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ విఫలమవడమే కాకుండా, పరోక్షంగా ఈ అక్రమ విక్రయాలకు సహకరిస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక వాతావరణం పూర్తిగా దెబ్బతినకముందే సంబంధిత శాఖ అధికారులు కఠినంగా స్పందించాలి. కేవలం నామమాత్రపు జరిమానాల తో సరిపెట్టకుండా,నిబంధనలు ఉల్లంఘించే వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలి. హైవేల పక్కన ఉన్న దాబాల్లోని సిట్టింగ్‌లను అరికట్టి, గల్లీ గల్లీలో వెలిసిన బెల్టు షాపులను రూపుమాపాలి.మద్యం రహిత పల్లెలుగా మార్చాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉంది.నిర్లక్ష్యం వీడి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తేనే పల్లెల్లో మళ్ళీ ప్రశాంతత నెలకొంటుంది.లేనిపక్షంలో సామాన్యుల ఆవేదన మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది.ఎక్సైజ్ శాఖ తన విధులను సక్రమంగా నిర్వహించి,అక్రమ మద్యం భూతాన్ని తరిమికొట్టాలని జగిత్యాల రూరల్ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. అధికారుల అలసత్వం కొనసాగితే గ్రామీణ వ్యవస్థలు ఛిన్నాభిన్నం కావడం తథ్యం.ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర దాడులు నిర్వహించాలిని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.




# సింగరేణిలో దూకుడు పెంచిన సమాఖ్య?

**పాత సంఘంలో చీలికతో కొత్త సమాఖ్య ఆవిర్భావం**

**కెంగెర్ల మల్లయ్య నాయకత్వంలో కొత్త దిశ**

**కార్మిక సంఘాల మధ్య పోటీ పెరుగుదల**

**వేతన సవరణ, ప్రైవేటీకరణపై పోరాటం**

**రాబోయే ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** సింగరేణి బొగ్గు గని ప్రాంతాల్లో కార్మిక రంగం ప్రస్తుతం కీలక మార్పుల దశలోకి ప్రవేశించింది. చాలా కాలంగా ప్రభావం చూపిన పాత కార్మిక సంఘంలో తలెత్తిన విభేదాల కారణంగా కొత్తగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య ఏర్పడింది. మే 4, 2026న ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద ఈ సమాఖ్యను అధికారికంగా ప్రకటించారు. ఈ సంఘం ఏర్పాటుతో కార్మిక వర్గంలో ఆసక్తి, చర్చలు, ఆశలు అన్నీ కలిసిన పరిస్థితి కనిపిస్తోంది. ఈ కొత్త సమాఖ్య ఏర్పాటుకు ప్రధాన కారణం పాత సంఘంలో నాయకుల మధ్య వచ్చిన విభేదాలే. ముఖ్యంగా ఒక నాయకుడిని గౌరవ స్థానం ఇవ్వడంపై అభ్యంత రాలు వ్యక్తమవడంతో సంఘంలో అంతర్గత కలహాలు ప్రారంభమయ్యాయి. ఈ విభేదాలు క్రమంగా పెరిగి, చివరకు చీలికకు దారితీశాయి. ఈ నేపథ్యంలో సంఘం మాజీ అధ్యక్షుడు కెంగెర్ల మల్లయ్య నాయకత్వంలో కొత్త సమాఖ్య రూపుదిద్దుకుంది. కార్మికుల సమస్యలను నేరుగా పరిష్కరించడమే తమ లక్ష్యమని, రాజకీయాలకు దూరంగా ఉంటామని నాయకులు ప్రకటిం చడం గమనార్హం. సింగరేణిలో ఇప్పటికే అనేక కార్మిక సంఘాలు పనిచేస్తు న్నాయి. వాటిలో జాతీయ స్థాయి సంఘాలు కూడా ఉన్నాయి. ఇప్పటివరకు పాత సంఘం ప్రధాన పాత్ర పోషిస్తుండగా, ఇప్పుడు కొత్త సమాఖ్య రావడంతో పరిస్థితులు మారే సూచనలు కనిపిస్తున్నాయి. కార్మికుల మద్దతు కోసం సంఘాల మధ్య పోటీ మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ పోటీ వల్ల కార్మికులు ఎవరి వైపు నిలుస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం రాజకీయపరంగా కూడా ప్రభావం చూపనుంది. పాత సంఘం బలహీనపడటం వల్ల దానికి అనుబంధంగా ఉన్న రాజకీయ శక్తికి నష్టం కలిగే అవకాశముంది. సింగరేణి ప్రాంతంలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. కొత్త సమాఖ్య స్వతంత్రంగా ఎదిగితే, అది భవిష్యత్తులో ఒక ప్రధాన శక్తిగా మారే అవకాశమూ ఉంది. కొత్తగా ఏర్పడిన సమాఖ్య బొగ్గు గనుల ప్రైవేటీకరణ అంశంపై గట్టిగా స్పందించింది. గనులను ప్రైవేటు వారికి అప్పగించడం వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని పేర్కొంటోంది. ఉద్యోగ భద్రత తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. దీనికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్యం చేసి పోరాటం చేస్తామని సమాఖ్య నాయకులు ప్రకటించారు. ఈ అంశం కార్మికుల్లో ఇప్పటికే ఉన్న ఆందోళనలను మరింత పెంచుతోంది. ఇక త్వరలో అమలు కానున్న వేతన సవరణ కూడా ముఖ్య అంశంగా మారింది. కార్మికులకు మెరుగైన వేతనాలు, సౌకర్యాలు అందిం చాలనే డిమాండ్ పెరుగుతోంది. కొత్త సమాఖ్య ఈ విషయంలో చురుకుగా వ్యవహరించి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని భావిస్తోంది. దీని వల్ల కార్మికులకు కొంత ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. వేతనాల పెంపుతో పాటు ఇతర సౌకర్యాల మెరుగుదలపై కూడా దృష్టి సారించనున్నారు. రాబోయే కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికలు కూడా ఈ సందర్భంలో కీలకంగా మారాయి. కొత్త సమాఖ్య ప్రవేశంతో ఓట్లు చీలే అవకాశం ఉంది. ఇది ఇతర సంఘాలకు లాభం చేకూర్చవచ్చు. అదే సమయంలో కొత్త సమాఖ్య కూడా కార్మికుల మద్దతు సంపాదించి బలపడే అవకాశముంది. ఎన్నికల ఫలితాలు సింగరేణి భవిష్యత్తును ప్రభావితం చేసే అవకాశం ఉంది. మొత్తం మీద చూస్తే, తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య ఆవిర్భావం సింగరేణిలో కొత్త మార్పులకు నాంది పలికింది. కార్మికుల ఆశలు, సంఘాల పోటీ, రాజకీయ ప్రభావం అన్నీ కలిసిన ఈ పరిణామం రాబోయే రోజుల్లో మరింత స్పష్టంగా కనిపించనుంది. ఈ కొత్త సమాఖ్య తన లక్ష్యాలను ఎంతవరకు సాధిస్తుం ది, కార్మికుల విశ్వాసాన్ని ఎంతవరకు గెలుచుకుంటుంది అన్నది కాలమే నిర్ణయించాలి.





**వెయ్యి కార్లు... 250 బస్సుల్లో**

# జన సమీకరణ

**మోదీ సభకు కరీంనగర్ నుండి అత్యధిక సంఖ్యలో జనం**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**పార్టీ నేతలు,ప్రజాప్రతినిధులతో మంతనాలు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 10న సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.చుట్టు పక్కల జిల్లాల నుండి భారీ ఎత్తున జనాన్ని సమీకరించే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక ద్రుష్టి సారించారు. గత నాలుగు రోజులుగా కరీంనగర్ లోనే మకాం వేసి ఇతర కార్యక్రమాలను పక్కనపెట్టి పార్టీ నేతలతో జన సమీకరణపై సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు. మాజీ ప్రజాప్రతినిధులతో సమావే శాలు ఏర్పాటు చేశారు. మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కంటెస్టెట్ కార్పొరేటర్లతోనూ మీటింగ్ లు నిర్వహించారు. జిల్లాల వారీగా మండలాల అధ్యక్షులతో, జిల్లా అధ్యక్షులతోనూ భేటీ అయ్యారు. గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల వారీగా జన సమీకరణ లక్ష్యాన్ని నిర్దేశిం చారు. మండలాల వారీగా జన సమీకరణపై ఇంఛార్జీలను నియమించారు. అట్లాగే మోదీ సభకు జన సమీకరణ విషయంలో రాష్ట్ర నాయకత్వం జిల్లాల వారీగా ఇంఛార్జీలుగా నియమించిన సంగతి తెలిసిందే. అందులో భాగాం కరీంనగర్ జిల్లా ఇంఛార్జిగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిరిసిల్ల జిల్లా ఇంఛార్జిగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సైతం జిల్లాల వారీగా పార్టీ నేతలతో మీటింగ్ నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని బస్సులు కావాలి.. ఎన్ని కార్లు కావాలనే వివరాలను నేతల నుండి వివరాలు తీసుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఏకంగా వెయ్యి కార్లు, 250 బస్సులను ఏర్పాటు చేసి వేలాది మందిని మోదీ సభకు తరలించాలని నిర్ణయించారు. దీంతోపాటు మోదీ సభకు తరలివచ్చేందుకు చాలా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ నేతల నుండి సమాచారం రావడంతో వారికి రవాణా, మంచి నీళ్లు, భోజన సదుపాయలు కల్పించి మోదీ సభకు తీసుకురావాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మోదీ సభకు జన సమీకరణ విషయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గం అగ్రస్థానంలో నిలిచేలా జనాన్ని సమీకరించాలని సూచించారు.

## తడిసిన ధాన్యాన్ని మద్దతు

## ధరతో కొనుగోలు చేస్తాం : మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రభాతవార్త :** అకాల వర్షాలకు తడిసినా వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథని మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీ త్యాలు, అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా కల్పించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లారీలు, హమాలీల కొరత లేకుం డా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం లో అవసరమైన మేర గన్నీ బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాల ని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు రైతు సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్డిఓ సురేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సైక్లింగ్‌తో ఆరోగ్యం, ఉపాధికి కొత్త మార్గాలు

### పెద్దపల్లిలో సైక్లింగ్ ఉద్యమానికి ఊపిరి
### నూతన కమిటీతో క్రీడాభివృద్ధికి దిశా నిర్దేశం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆరోగ్యం, పర్యావరణం, ఉపాధి!!ఈ మూడు రంగాలలో సైక్లింగ్ కీలక పాత్ర పోషించగలదని నిపుణులు పేర్కొంటున్నారు. పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సమావేశం ఈ దిశగా కొత్త చర్చలకు వేదికైంది. బుధవారం రామగుండం ఎన్టీపీసీ శ్రీమయు గ్రాండ్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అబ్జర్వర్ సురభి వేణు గోపాల్ పాల్గొని సైక్లింగ్ ప్రాముఖ్యతను వివరించారు.ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలకు సైక్లింగ్ సమర్థ పరిష్కారమని ఆయన అన్నారు. రోజూ సైక్లింగ్ చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధులను తగ్గించుకోవచ్చని, శరీరంలోని అన్ని అవయవాలు చురుకుగా పనిచేస్తాయని వివరించారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో కూడా సైకిల్ వినియోగం కీలకమని సూచించారు.కేవలం ఆరోగ్యానికే కాకుండా, సైక్లింగ్ క్రీడలు యువతకు ఉపాధి అవకాశాలను కూడా అందించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం ద్వారా క్రీడాకారులు గుర్తింపు పొందడమే కాకుండా ఆర్థికంగా ఎదగవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో సైక్లింగ్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు అవసరమని సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అసంపెల్లి వాసు, ప్రధాన కార్యదర్శిగా తగరపు శంకర్, ఉపాధ్యక్షులుగా అంబంటి సంతోష్ రావు, కొమురోజు శ్రీనివాస్, టి. రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ సహజ రాజేందర్, జూపల్లి తిరుమలరావు, కొయ్యడ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బైరం సతీష్, లీగల్ అడ్వైజర్‌గా సంజయ్ కుమార్ ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మల్లెమేన కరాటే శ్రీనివాస్, అబ్బ రమేష్, టి. శ్రీ వర్షిత, బోయపోతు రాము, దేవేందర్ పెనుగొండ, పోయిల సాగర్, పసునూటి చందు, మంథని నాగరాజు, నరేందర్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సుద్దాల శ్రీనివాస్, సందీప్, హకీం, సతీష్, రవి కిరణ్, చారి, శ్రీనివాస్, రాజేందర్, మధు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. పెద్దపల్లిలో సైక్లింగ్ ఉద్యమానికి ఇది కొత్త ఉత్సాహాన్ని తీసుకురానుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు ఘన సత్కారం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు అశోక్ కుమార్‌ను సుల్తానాబాద్‌లో ఘనంగా సత్కరించారు. పెద్దపల్లి పర్యటనలో భాగంగా బుధవారం సుల్తానాబాద్‌కు వచ్చిన ఆయనకు స్థానిక సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సుల్తానాబాద్‌కు రావడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ పుష్పగుచ్ఛం అందించి, పూలమాలలు, శాలువాతో అశోక్ కుమార్‌ను సత్కరించారు. చిన్న వయసులోనే ఉన్నత పదవిని సాధించి యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు తెలిపారు. క్రీడల అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ క్రీడలకు కంచుకోటగా నిలిచిందని, ఇక్కడి నుంచి అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి తిరుపతి, అంతటి శంకరయ్య, బైరగోని రవీందర్ గౌడ్, సిలివేరి మహేందర్, గెల్లు మధుకర్ యాదవ్, శెట్టి శ్రీనివాస్, సిలివేరి రాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎంఆర్ఓ ఆకస్మిక తనిఖీ

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంఆర్ఓ అబూబకర్ ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రమేష్ కూడా ఆయనతో కలిసి పాల్గొన్నారు. రైతులు తీసుకొచ్చిన వడ్లు సకాలంలో కొనుగోలు అవుతున్నాయా లేదా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు.వడ్లు కొనుగోలు ఆలస్యమవుతున్నాయా, లారీల కొరత ఉన్నదా, లేబర్ కొరత ఉన్నదా వంటి విషయాలను ఎంఆర్ఓ అబూబకర్ మరియు ఆర్ఐ రమేష్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇప్పటికే ఎంత మేరకు వడ్లు కొనుగోలు అయ్యాయో, ఇంకా ఎంత నిల్వ ఉందో రికార్డులు పరిశీలించి అధికారులను ప్రశ్నించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైతే అదనపు లారీలు మరియు లేబర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఎంఆర్ఓ అబూబకర్ సూచనలు జారీ చేశారు. రైతుల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రాథమిక సహకార సంఘాలకు పూర్వ వైభవం

ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్

ప్రభాత వార్త కోనరావుపేట:



ప్రాథమిక సహకార సంఘాలకు పూర్వ వైభవం వస్తుందని ఫ్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య యాదవ్ అన్నారు బుధవారంబాధ్యతలు చేపట్టారు గతంలో రద్దు చేసిన వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలక వర్గాలను తిరిగి పునర్నియమించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కీలక పరిణామం చోటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. బుధవారం విధుల్లో చేరారు.ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ న్యాయస్థానం తీర్పుతో సహకార సంఘాలకు పూర్వ వైభవం తిరిగి వచ్చిందన్నారు. సంఘ పరిధిలోని రైతులకు అవసరమైన సేవలు, పంట రుణాలు, ఇతర సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట సర్పంచ్ కాశీరాం మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాంధాల లింబయ్య కేడీసీసీ బ్యాంకు మేనేజర్ దేవరాజు ప్యాక్స్ పాలకవర్గ సభ్యులు, సహకార సంఘం అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సింగిల్ విండో చైర్మన్ గా రామ్మోహన్‌రావు

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**కొలనూరు సింగిల్ విండో చైర్మన్ గా రామ్మోహన్ రావు బాధ్యతలు చేపట్టారు. బుధవారం మండలం లోని కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ తో పాటు డైరెక్టర్ లు బాధ్యత లు చేపట్టారు. హైకోర్టు హైకోర్టు తీర్పుతో తిరిగి పాలకవర్గం బాధ్యతలను చేపట్టారు. సందర్భంగా చైర్మన్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటూమని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఇక్కడ వైస్ చైర్మన్ మహేష్, డైరెక్టర్లు సత్యనారాయణ, శ్రీనివాస్, అంజయ్య నాగిరెడ్డి, ప్రభాకర్, రాములు ఉన్నారు.



# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన దబ్బెట సదయ్యకు చెందిన గేదె బుధవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ షాక్ కు గురై మృతి చెందింది. గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సదయ్య తెలిపిన వివరాల ప్రకారం, బర్రె విలువ సుమారు రూ.60,000 వరకు ఉంటుందని ఈ ప్రమాదంతో అతనికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు కోరాడు.

## మనోజ్ గౌడ్ చేతుల మీదుగా సెమీఫైనల్ మ్యాచ్ ప్రారంభం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీ.శే. అల్లాడి అరవింద్ రావు స్మారకార్థం నిర్వహిస్తున్న సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు తుది దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బుధవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ను బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. సెమీఫైనల్ పోటీలో రాహిల్ కింగ్స్, అమ్మలు గ్యాంగ్స్ ఆఫ్ గ్రౌండ్ జట్లు తలపడగా మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న గర్రెపల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, నిర్వాహకులను ఆయన అభినందించారు.భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో పోటీలు నిర్వహించాలని సూచించారు.ప్రేక్షకుల కేరింతల మధ్య సాగిన ఈ సెమీఫైనల్ మ్యాచ్ క్రీడాభిమానుల్లో ఉత్సాహాన్ని నింపగా, ఫైనల్ మ్యాచ్‌పై ఆసక్తి నెలకొంది.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ అమీరిశెట్టి రాకేష్, అంతటి లక్ష్మణ్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ అరుణ బాపురావు, దున్నపోతుల మధు, ఆర్గనైజర్లు దేశెట్టి సందీప్, క్రాంతి, సీనియర్ క్రీడాకారులు ఇక్బాల్, సంజీవ్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి బోర్వెల్,హైమాక్స్ లైట్స్ వేయిస్తానని హామీ ఇచ్చిన మంత్రి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలోని ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కూమార్ ని కలిసి పెద్దమ్మ తల్లి పట్నాలు ఉన్నందున ఆలయానికి బోర్ వెల్, హైమాక్స్ లైట్స్ వేయించమని మంత్రి ని కొరగా ఆయన వెంటనే స్పందించి బోర్ వెల్, హైమాక్స్ లైట్స్ వెయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోమ్మనవేని రాకేష్,పెద్దిరెడ్డి క్రిష్ణ రెడ్డి,కోమ్మ రాజేశం,అడిశెర్ల రాజేశం,గాండ్ల అనిల్,బత్తిని నరసింగం,బొమ్మనవేని అంజయ్య,చంద్రయ్య, కోమురయ్య,కనకయ్య,చొప్పరి చంద్రయ్య,చోప్పరి అంజయ్య,అమరకోండ స్వామి,చోప్పరి కోమురయ్య,హనుమయ్య,వీరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బొమ్మెనలో ఘనంగా బడిబాట

**కథలాపూర్ ప్రభాతవార్త,**

బుధవారం కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామంలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఈ విద్యా సంవత్సరంలో అందించబోయే 21 రకాల వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్ గురించి తల్లిదండ్రులకు వివరించారు.గ్రామ సర్పంచ్ చిందం సుధాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన సుశిక్షితులైన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, వారి ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. బడిబాట కార్యక్రమంలో హై స్కూల్లో 12 మంది, ప్రాథమిక పాఠశాలలో 15 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. గ్రామ రెండవ వార్డు సభ్యుడు జంగం రంజిత్ తమ ముగ్గురు పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం హర్షనీయం. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మధు కుమార్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి , రమేష్ ,



సిరికొండ కాంప్లెక్స్ కు చెందిన వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వసంత, జయలక్ష్మి, మహేష్, రాజశేఖర్, సవిత, శ్రీధర్, రాజేష్, రమేష్, అరుణ, శ్రీనివాస్, వెంకటేష్, సాయిరెడ్డి, శివకృష్ణ, ప్రశాంత్, మణికంఠ, శిరీష, శ్రావణి, ప్రసన్న దీప్తి, సౌమిక, రాజేశ్వరి, సి.ఆర్.పి విజయ్, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, ఈశ్వరమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాక్స్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన బాపు రెడ్డి

**కథలాపూర్ ప్రభాతవార్త,**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన పిఎసిఎస్ చైర్మన్ ల పదవీ కాలాన్ని కొనసాగించాలని కోర్టు ద్వారా తీర్పు వెలువడిన అనంతరం బుధవారం కథలాపూర్ మండల భూషన్ రావు పెట్ పాక్స్ సొసైటీ చైర్మన్ పదవి బాధ్యతల ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్, భూషన్ రావు పెట్ పిఏసిఎస్ చైర్మన్ లోక బాపు రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మి గంగారెడ్డి,గుండారపు గంగాధర్, ఆకుల



నర్సయ్య, క్యాతం అనంత రెడ్డి, తిపిరెడ్డి శ్రీకాంత్, లోక రాజ రెడ్డి, గడ్డం దులూర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, పురుకుటపు గంగారెడ్డి,సూరనేని వినోద్ రావు, పాక్స్ సీఈఓ సంజీవ్,రాగుట్ల విజయ్ తదితరులు ఉన్నారు.

# రైతుల కు సకల సౌకర్యాలు... మద్దతు ధర

**మల్యాల/ ప్రభాతవార్త**

రాష్ట్రం లో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,వ్యవసాయ రంగంలో పంటల మార్పిడి, అధిక లాభాలు వచ్చే ఆధునిక పంటల



సాగు, ఉత్పత్తులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు తాము అందిస్తున్న సేవలను వివరించారు, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, సహకార బ్యాంక్ అధికారి మార్కండేయ, వెటర్నరీ డాక్టర్ రాజకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాణి, ఏఎంసీ సూపరింటెంట్ శ్రీదేవి, తో పాటు ఏఎంసీ అధికారులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లపై రైతులు అబద్ధపు ప్రచారాలును నమ్మొద్దు

**మల్యాల/ ప్రభాతవార్త**

రైతులు పండించిన ప్రతి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఈ విషయంలో రైతులు ఏ మాత్రం ఆందోళన చెందవద్దని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు, బుధవారం సాయంత్రం మండలంలోని రామన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు, ఈ



సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని వెను వెంట కొనుగోలు చేసి తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, కొనుగోలులో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు తాను స్వయంగా సమీక్షిస్తున్నట్లు, ధాన్యం కొనుగోల పట్ల కొన్ని పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా రైతులకు ఆయన సూచించారు, ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

### మూడోసారి ప్రధానిగా ఎన్నికై మొదటిసారి

# రాష్ట్రానికి వస్తున్న మోడీ సభను సక్సెస్ చేయాలి

**మల్యాల /ప్రభాతవార్త**

దేశ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టి, మొదటిసారి తెలంగాణ రాష్ట్రానికి ఈనెల 10న వస్తున్న ప్రధాని మోడీ సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్కీ నారాయణ కోరారు, మండల కేంద్రంలో బుధవారం పార్టీ శ్రేణులతో పీఎం సభ సన్నాహక సమావేశం నిర్వహించారు, ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు గాను మండల వ్యాప్తంగా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు, తెలంగాణ భావితరాలకు రాష్ట్రంలో బిజెపి




అధికారంలోకి రావడం అత్యవసరమని , కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్ర ప్రజలు గందరగోళంలో ఉన్నారని ఆయన అన్నారు, కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, మద్దుట్ల సర్పంచి తిరుపతి, బీజేవైఎం అధ్యక్షులు పొన్నంటి గౌతం, మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్, నాయకులు జనగాం రాములు, నీలం రవి, తో పాటు బూతు స్థాయి అధ్యక్షులు , మండలంలోని పలువురు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు,




## స్వగ్రామానికి చేరిన మృతదేహం:

**మల్యాల /ప్రభాతవార్త**



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఫక్రుద్దీన్ అనే వ్యక్తి జీవనోపాధి నిమిత్తం మస్కట్ వెళ్లగా అక్కడ ఐదు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు, దీంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు, కాగా ఫక్రుద్దీన్ మృతదేహం బుధవారం స్వగ్రామం రామన్నపేటకు చేరుకుంది, ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఫక్రుద్దీన్ ఇంటికి వెళ్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,

## నూక పల్లిలో కొలువుతీరిన పాత పాలక మండలి

**మల్యాల/ ప్రభాతవార్త**



రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సింగల్ విండోలలో పాతక పాలకవర్గాలే కొనసాగించాలని ఆదేశాలు రావడంతో మల్యాల మండలం నూకపల్లి సింగిల్ విండో పాలకవర్గం బుధవారం మళ్లీ బాధ్యతలను చేపట్టింది, ఈ మేరకు సహకార అధికారులు బాధ్యతలను అప్పగించారు, చైర్మన్ గా బోయినపల్లి మధుసూదన్ రావు తో పాటు పాలకవర్గ మండలి సభ్యులు తమ బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా మద్దతుల సర్పంచ్ సంకుర్తి తిరుపతి ఉప సర్పంచ్ రాజు పాలక మండలిని అభినందించారు,

## రైతు సంక్షేమానికి పాటు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మల్యాల/ ప్రభాతవార్త**

రాష్ట్రం లో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,వ్యవసాయ రంగంలో పంటల మార్పిడి, అధిక లాభాలు వచ్చే ఆధునిక పంటల సాగు, ఉత్పత్తులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు తాము అందిస్తున్న సేవలను వివరించారు, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, సహకార బ్యాంక్ అధికారి మార్కండేయ, వెటర్నరీ డాక్టర్ రాజకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాణి, ఏఎంసీ సూపరింటెంట్ శ్రీదేవి, తో పాటు ఏఎంసీ అధికారులు పాల్గొన్నారు

## రూ,8 లక్షల ఎల్ఓసి అందజేత

**మల్యాల/ ప్రభాతవార్త**



మల్యాల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మోత్కు మహేష్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండగా అతనికి ఖరీదైన వైద్యానికి గాను స్థానిక నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లారు, స్పందించిన ఎమ్మెల్యే మహేష్ కు మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పటల్ లో వైద్యానికి గాను రూ 8 లక్షల ఎల్ఓసి ని ఎమ్మెల్యే సత్యం బుధవారం బాధితునీ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు

# ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ కె. హరిత**

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 6, ప్రభాతవార్త :**
అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో అక్రమ ఇసుక రవాణాపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేకుండా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మన ఇసుక వాహనం ఆన్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుక సరఫరా ఏప్రిల్ 1 నుండి జిల్లాలో పకడ్బందీగా అమలు అవుతుదని కలెక్టర్ అన్నారు ఏప్రిల్ మాసములో మన ఇసుక వాహనం ద్వారా 6852 ట్రాక్టర్ల ఇసుక తరలించడం ద్వారా ప్రభుత్వానికి 18,50,978 రూపాయలు మే నెల 5వ తేది వరకు 883 ట్రాక్టర్ల ఇసుక బుకింగ్ ద్వారా 2,48,691 రూపాయలు



ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు జిల్లాల్లో 27 చోట్ల ఇసుక రిచ్ లు వున్నాయని, అక్కడి నుండి ఇసుకను బుకింగ్ ద్వారా తీసుకోవచ్చున్నారు అనుమతి లేకుండా ఇసుక తరలించే వారిపై నిఘా వుంచాలన్నారు. రాత్రి పుట తనిఖీలు చేపట్టాలన్నారు. మన ఇసుక వాహనం విధానమును ఇంకా పటిష్టంగా అమలు చేయాలని, డ్రోన్ ద్వారా వాగులలో అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో పోలీస్, రెవెన్యు, గనులు, భూగర్భ, మిషన్ భగిరత, నీటి పారుదల, పంచాయత్ రాజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటీడీఏ పీవో మంద మకరందు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 6, ప్రభాతవార్త:**
ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు బుధవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీవో మకరందు కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు అధి కారులు పలు అంశాలపై చర్చించారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏ ద్వారా అమలవుతున్న గిరిజన అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులను పీవో వివరించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా ఏజెన్సీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర చాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఉపాధి హామీ పనులు, రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ, పోడు భూ ముల సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సకాలంలో, పారద ర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు నిరంతరం పర్యటించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. ఐటీడీఏ, ఇతర శాఖల సమన్వయంతో ఏజెన్సీ అభి వృద్ధికి కృషి చేయాలని కోరారు.



# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**-కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, మే 6, ప్రభాతవార్త:**



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, పౌరసరఫరాల శాఖ అధికారులు, రవాణా గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో గోదాములను తక్షణమే ప్రారంభించి, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని నిల్వ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 10 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, సుముఖ్ గోదాం సామర్థ్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండగా, ఇతర గోదాముల సామర్థ్యం మొత్తం 61 వేల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఈ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు ఇప్పటికే విడుదల చేసినందున మిల్లర్లు ఆలస్యం చేయకుండా బిల్లుల ప్రకారం వరి ధాన్యం తీసుకుని మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మిల్లుల బ్యాంక్ గ్యారంటీలను సమీక్షించి, అర్హత ఉన్న మిల్లులకు వరి ధాన్యం విడుదల చేయాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి తప్పనిసరిగా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో సన్నాల సాగు 90 శాతానికి పైగా ఉన్నందున, కొనుగోలు పరిమాణాన్ని గత సంవత్సరాల కంటే మరింత పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న గోనె సంచులను మిల్లర్లు పరస్పర అవగాహనతో అవసరమైన చోట వినియోగించుకోవాలని, గోనె సంచుల కొరత ఎక్కడా లేకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ బాధ్యతలను క్రమంగా నిర్వర్తిస్తూ, రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

## విశ్రాంత గురువుకు ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**
సుల్తానాబాద్‌కు చెందిన విశ్రాంత గురువు ఎం.డి. వలియుద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆయనకు అండగా నిలిచారు. గురువు పరిస్థితిని తెలుసుకున్న శిష్యులు పోలాడి రామ్ గోపాల్, ఎన్. నారాయణ బాబు, జె. మల్లయ్య, డీలర్ అంజయ్య గౌడ్, ఆర్. స్వామి దాస్, గడ్డం అశోక్ రెడ్డి, పన్నాల రాములు, గడ్డం శ్రీనివాస్, దొడ్ల అంజనీ ప్రసాద్, పల్లెర్ల నరేందర్, మిట్టపల్లి రామకృష్ణ, పీవీ శ్రీనివాస్, కొమురవెల్లి



అశోక్, కొమురవెల్లి భాస్కర్, ఎండి. ముజాహిద్, ఎండి. అలీ మహమ్మద్ కలిసి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా గురువుకు ధైర్యం చెబుతూ, తాము చదువులో ఎదగడానికి గురువే కారణమని గుర్తుచే సుకున్నారు. అనంతరం అందరూ కలిసి రూ.30 వేల నగదును అంద జేశారు. పూర్వ విద్యార్థుల ప్రేమాభిమానాలకు వలియుద్దీన్ ఆనందం వ్యక్తం చేస్తూ, వారు ఆయురారోగ్యాలతో ఉండి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులు సైడ్ డ్రైన్, సిసిరోడ్ పనులకు బుధవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ ప్రజల మౌలిక వసతుల కొరకు రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం ప్రతి క్షణం కష్టపడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ ఉప సర్పంచ్ శ్రీరంత ప్రవీణ్, గీతాంజలి డిగ్రీ కాలేజ్ కరెస్పాండెంట్ ఉల్కపాటి రాజేశం, వార్డ్ సభ్యులు కొండ్ర లక్ష్మణ్, గొర్ల శ్రీనివాస్, రాచర్ల అశోక్, రాపెల్లి రాజయ్య, అప్పని తిరుపతి, ముద్దసాని కిరణ్, ప్యాక్ డైరెక్టర్ చింతం స్వామి, రాజారాం తాళ్లపల్లి సునీల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నాంపల్లి ఫౌండేషన్

**మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత**

**నాంపల్లి స్వామి, నాంపల్లి సంపత్ కుమార్**



**జూలపల్లి, ప్రభాతవార్త:** తేలుకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన సొల్లు బక్కవ కుటుంబాన్ని నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ సభ్యులు బుధవారం నాడు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో కొత్తకొండ కళ్యాణి కి 5000/ రూపాయలు, 25 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ పాల్గొని, ఆపద సమయంలో నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న ఫౌండేషన్ సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. మరణించిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాంపల్లి స్వామిని, ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులతో పాటు గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆవశ్యకతపై అవగాహన

**జూలపల్లి, ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ,99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం వడ్కపూర్ రైతు వేదికలో రైతు వారం కార్యక్రమంను వ్యవసాయ శాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు నేల ఆరోగ్యం పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం, వరిలో సన్న రకాల సాగుపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్షల ఆవశ్యకత, భూమిలోని సేంద్రియ కర్బన ప్రాముఖ్యత, యూరియా వంటి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము సాగుపై దృష్టి సారించాలని కోరారు. దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్ష పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సైంటిస్ట్ డా., సంపత్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మెన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, వడ్కపూర్ సర్పంచ్ పుల్లూరి ప్రశాంతి, కీచులాటపల్లి సర్పంచ్ మెండే తిరుపతి, కాచాపూర్ ఉప సర్పంచ్ దాడి మనోహర్, ఏఈఓ టీ. రాకేష్, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ కొండ హరీష్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మెట్‌పల్లిలో పెద్దచెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం

**– రూ.2.86 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ పనుల ప్రారంభం**

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు అభివృద్ధి పనులకు బుధవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అధ్యక్షతన, అమృత్ 2.0 గ్రాంట్ నిధుల నుంచి రూ.2 కోట్ల 86 లక్షల వ్యయంతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నర్సింగరావు సహకారంతో మెట్‌పల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కౌన్సిలర్ల సహకారంతో పాలకమండలి పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, మెట్‌పల్లి మున్సిపాలిటీ ఇంటి పన్ను వసూళ్లలో జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రతిభతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు అందుతున్నాయని, జూలైలో మరో రూ.3 కోట్ల గ్రాంట్ మంజూరు అయ్యే అవకాశముందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజలు–కౌన్సిలర్ల సహకారంతో మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. పెద్దచెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులు



త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు రెబ్బాస్ మహేష్ యాదవ్, బత్తుల నరేష్, పందిరి రమేష్, అంగడి పురుషోత్తం, కాజా అజీముద్దీన్, మాసుల ప్రవీణ్, బోడ్ల ఆనంద్, గుడికందుల అజయ్, నునుగొండ నరేష్, కోఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి, నాయకులు ధర్మపురి వేణుగోపాల్, బంగారు కాళ్ల కిషోర్, జావిద్, డి.ఈ నాగేశ్వరరావు, ఏ.ఈ దీపక్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గోదూరు, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తాండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఆయన వెంట మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, మండల తహసిల్దార్ వరప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన జువ్వాడి నర్సింగరావుకు ఘన సన్మానం

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావుని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమైన బాధ్యతలు స్వీకరించిన నర్సింగరావు సమాజ అభివృద్ధికి, ముఖ్యంగా వెల్మ సంఘ సంక్షేమానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు మైలారపు రాంబాబు జువ్వాడి నర్సింగరావు కు పూలబోకే అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. ఇలాంటి ఉన్నత పదవికి నర్సింగరావు ఎంపిక కావడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు

## ఘనంగా బీరప్ప ఉత్సవాలు

**భీరయ్య ఆలయంలో జువ్వాడి ప్రత్యేక పూజలు**



**మల్లాపూర్ ప్రభాతవార్త** మల్లాపూర్ మండలం కేంద్రంతో మండలంలోని వేంపల్లి, రేగుంట గ్రామాలలో బుధవారం కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పర్యటించారు. మండలం కేంద్రంలో నిర్వహిస్తున్న భీరయ్య జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వ హించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు నాగుల అనూష వినోద్ కు సంబంధించిన గృహాణి పరిశీలించి, ఎస్ఎస్సి ఫలి తాలలో మోడల్ స్కూల్ లో టాపర్ గా నిలిచిన విద్యార్థి రిశ్వంత్ (570మార్కులు) విద్యార్థిను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అనారోగ్యంకు గురైన కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు .అలాగే మండలంలోని వేంపల్లి, రేగుంట గ్రామాలలో పలు శుభకార్యాలయాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వన తరప పుష్పలత, నరసయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలా దళపతి రెడ్డి, మాజీ అధ్యక్షులు నల్ల రాజన్న, మాట్ల సోమయ్య ఆనంద్ గౌడ్, బాపురెడ్డి లక్పత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి,వెను వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మండలంలోని మెట్ల చిట్టాపూర్,విట్టంపేట గ్రామాల్లో వరి ధ్యాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం,నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో, జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు,టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ధాన్యం ను కాపాడాలని అన్నారు. కలెక్టర్ వెంట మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసిల్దార్ నీత,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ విస్మరిస్తే చట్టపరమైన చర్యలు

**ఆర్డీవో జి.నర్సింహారావు.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** వృద్ధ తల్లి దండ్రుల పోషణ విస్మరించే పిల్లలు శిక్షార్హులేనని,చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మెట్ పల్లి ఆర్డీవో జి.నర్సింహా రావు అన్నారు.పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో నర్సింహా రావును జిల్లా,డివిజన్ ప్రతి నిధులు బుధవారం మర్యాద పూర్వకముగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. అలాగే జిల్లా శాఖ ముద్రించిన వృద్ధుల సంరక్షణ పుస్తకాలను ఆర్డీవో ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆర్డీవో మాట్లాడుతూ.. వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు, నిరాధరణకు గురిచేస్తే 6మాసాల జైలు శిక్ష తో పాటు, తల్లి దండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి ఆ తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి చేయించడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లాలో రెవిన్యూ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులుగా,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులుగా ఉద్యోగులకు, పెన్షనర్లకు, వయోధికులకు సేవలందిస్తున్న జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను వారి ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి,సీనియర్ సిటిజెన్స్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి,కార్యదర్శి సొడాల కమలాకర్,ఉపాధ్యక్షులు మద్దెల స్వామి,ఎం. డి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

## ఘనంగా ముత్యాల పోచమ్మ దేవాలయం 16వ వార్షికోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ దేవాలయ 16 వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వ్యాపార తదితర రంగాలలో వృద్ధి సాధించాలని పోచమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రజలందరి పట్ల ఎల్లవేళలా కొనసాగాలని కోరుకోవడం



జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు గుడ్ల శ్రీనివాస్ , కూర భాగ్యలక్ష్మి దేవరాజు , అడిచెర్ల రూపా , గెంట్యాల శ్యామల, మంచే రేణుక , రమ్య , అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కోడం సంజీవ్ , శంకర్ , తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో డిసిసి అధ్యక్షులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 21వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహాన్ని స్థానిక కౌన్సిలర్ లింగంపల్లి గంగరాజు తో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ప్రారంభించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా ఉంటూ రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబం ఏ ఒక్కరు కూడా ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు . పేదల కుటుంబాలలో కాంగ్రెస్ ప్రభుత్వం సంతోషాన్ని నింపిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణలో పేద కుటుంబాలు ఎంతో సంతోషంగా



ఉంటున్నాయని చెప్పారు. పేదలకు ఉచిత కరెంటు మహిళలకు ఉచిత ఆర్టిసి బస్సు ప్రయాణం వంటి ఎన్నో పథకాలు పేదలకు ఇచ్చి ఈ రెండున్నర సంవత్సరాలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంధు, పట్టణ కార్యదర్శి రమేష్, 32వ వార్డ్ కౌన్సిలర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## వల్లంపట్లలో క్రికెట్ కిట్ అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల గ్రామ క్రీడాకారులకు బుధవారం క్రికెట్ కిట్ అందించారు.బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కె టి ఆర్ కిట్ ను అందజేయడం జరిగిందని నాయకులు సూచించారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం పార్టీ లక్ష్యం అన్నారు.క్రీడల వల్ల మానసిక,శారీరక ఉల్లాసం కలుగుతుందని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట నర్సింహా రెడ్డి, ఉప సర్పంచ్ వంశీ, వెంకటనర్సయ్య, భాస్కర్,అశోక్,రమేష్, మల్లేశం, బాబు, ముత్తయ్య,రాకేష్,సమ్మెందర్,శ్రీకాంత్,ఆంజనేయులు,అశోక్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశం

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాలను జిల్లా కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు మునిగల రాజు ప్రారంభోత్సవం చేశారు.ఈ మేరకు లబ్ధిదారులకు కెకె మహేందర్ రెడ్డి చిరు కానుక పట్టు వస్త్రాలను మునిగల రాజు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మునిగల రాజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆగిన కాంటలు, అన్నదాతలకు తీవ్ర ఇబ్బందులు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంటలు ప్రారంభం కాక రైతులు వర్షాల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముస్తా బాద్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమవుతుందని అన్నారు.వెంటనే కాంటలను వేగవంతం చేసి రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని సూచించారు.

## అనుమతి లేని గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి

హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు భీమవరం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల రాజరాజేశ్వర హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు భీమవరం శ్రీనివాస్ అన్నారు . భారత్ గ్యాస్ ఏజెన్సీ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని గ్యాస్ ఏజెన్సీ ఎదుట జిల్లా ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల గ్యాస్ ఏజెన్సీ కరీంనగర్ పేరుతో సిరిసిల్ల జిల్లా కేంద్రానికి లారీ తీసుకోవచ్చు అనుమతి లేకుండా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అనుమతి లేని గ్యాస్ ఏజెన్సీ పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు పౌర సరఫరాల అధికారులు అక్కడి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పరమేశ్వరి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వేణు , ముస్తాబాద్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు దామోదర్ రావు, కొనరావుపేట హెచ్ పి గ్యాస్ నిర్వహకులు గంప అభిషేక్ , సహస్ర గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు బాలకృష్ణ గంభీరావుపేట హెచ్.పీ గ్యాస్ నిర్వహకులు దేవదాస్ తదితరులు పాల్గొన్నారు

## దేశానికి ఆదర్శంగా సహకార సంఘాలు

నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్రావు



గంభీరావుపేట, ప్రభాతవార్త

సహకార సంఘ సభ్యులకు మెరుగైన సేవలు అందిస్తూ కరీంనగర్ జిల్లా సహకార సంఘ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. బుధవారము ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతు వారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘ వ్యవస్థ సభ్యులకు మెరుగైన బహుముఖ సేవలు అందిస్తూ ఇప్పటికి ఎన్నో అవార్డులు దక్కించుకున్నట్లు తెలిపారు. సంఘాలు మరింత బలోపేతం అయ్యేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలన్నారు. నాడు నష్టాల్లో ఉన్న సహకార సంఘ బ్యాంకులు నేడు లాభాల్లో ఉండి అగ్రగామిగా నిలిచాయన్నారు. సహకార సంఘాలు ప్రగతి బాటలో నడవాలంటే సంఘ సభ్యులే సంఘాలకు పట్టుకొమ్మలన్నారు. సహకార సంఘ పరిధిలో మినరల్ వాటర్ 45 ఆర్వో ప్లాంట్లు, 40 పెట్రోల్, డీజిల్ బంకులతో పాటు 6 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసి సభ్యులకు బహుముఖ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర సహకార సంఘ పరిధిలోని సంఘాలు, బ్యాంకులలో కొత్తగా 9 వేల మందికి శాశ్వత ఉద్యోగాలు, 900 మందికి రోజువారి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా సంఘం ద్వారా మండల పరిధిలోని గోరంటాలలో 2000 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ కేంద్రంతో పాటు, మోడల్ రైస్ మిల్ నిర్మాణం చేసుకుని ధాన్యం మిల్లింగ్ చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గంభీరావుపేట సింగిల్ విండో చైర్మన్ గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన రవీంద్రరావును ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్లు మల్లుగారి పద్మ, అంజయ్య, వైస్ చైర్మన్ రామాంజగౌడ్, సీతాఈ రాజిరెడ్డి, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్రెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణరావు లతోపాటు పలువురు నాయకులు సింగిల్ విండో డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## టెక్నికల్, బ్యాంకింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షటాస్క్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన బ్యాచ్ లు ప్రారంభం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల టాస్క్(తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) రీజనల్ సెంటర్లో టెక్నికల్ కోర్సులు, బ్యాంకింగ్ నందు ఉచిత శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. డిగ్రీ , బీటెక్ అభ్యర్థులకు ఈ నెల 8వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఓరియెంటేషన్ కు హాజరు కావాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులకు 11 వ తేదీ నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీతో ఉపాధి



అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు 9573420718, 7075522671 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు .

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు త్వరిత గతిన పూర్తి చేయాలి
- అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని1 వార్డులో బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూబేస్ మెంట్ ఉండి ఇళ్లు కట్టుకునే వారికి, గృహ లక్ష్మీ పథకంలో బేస్ మెంట్ నిర్మాణ దశలో ఉన్న వారికి సైతం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో గ్రామాల్లో పండగ వాతావరణంజగిత్యాల పట్టణంలో4500 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయటం జరిగింది3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా నిర్మాణ దశలో ఉన్నాయి...అదనంగా మరిన్ని ఇండ్లను త్వరలో మంజూరు చేస్తాంఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, చీర కానుకగా ఇచ్చి, గృహ ప్రవేశం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ 1వ వార్డుకు చెందిన సంబు రాయలింగు లక్షి ్మ దంపతులకు మరియు సంబు మల్లయ్యఇందిరమ్మ ఇల్లును



ప్రారంభించి, సారంగాపూర్ మండల కొనాపూర్ గ్రామానికి చెందిన గుండా సత్తెమ్మ చిన్న మల్లయ్యా ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై, ఆర్పపల్లి గ్రామానికి చెందిన మామిడిపల్లి జయ గంగాచారి మరియు కుడుకల జలజ రాజా లింగారెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ,కమిషనర్ సత్యప్రణవ్, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్ చెట్టే గంగాధర్, కోరే గంగమ్మల్లు, ఎంపీడీవో సలీం, స్తానిక సర్పంచులు సొల్లు సురేందర్ రమేష్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి రాజేందర్ రెడ్డి శేఖర్ గౌడ్ మాజీ పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, సర్పంచులు బాస మహేష్, కొలపాక రాధ రాజు, శేఖర్, బాపి రాజు, నాయకులు మల్లేష్, రెడ్డి, లక్ష్మణ్, గోపాల్, రాజేందర్, తిరుపతి, రెడ్డి ,మాణిక్య రావు, నాంపల్లి, చిన్నారెడ్డి కచు రాజమల్లు, దయాల కిష్టయ్య, ,వార్డు సభ్యులు, గ్రామ మండల నాయకులు పాల్గొన్నారు.

# పదిహేను రోజులైనా గింజ కొనలేదు

## - ప్రభుత్వంపై దావ వసంత సురేష్ ఫైర్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అనంతరం గ్రామంలో వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పంట కోసి రోడ్లపై, కల్లాల్లో వడ్లు పోసి 20 రోజులు గడుస్తోందని, ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి 15 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరుతో ఎన్నికల సమయంలో పెద్ద పెద్ద మాటలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక పండించిన పంటను కూడా సకాలంలో కొనలేని నిస్సహాయ స్థితిలో ఉందని విమర్శించారు. రైతు సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి



లేదని, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో జాప్యం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అయిల్నేని ఆనంద్ రావు, మోహన్, శ్రీపాల్, జలంధర్, రాజమల్లు, మల్లేశం, గంగాధర్, తిరుపతి, సత్తన్న, భాగ్య, మల్లయ్య పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో సొంతింటి కల సాకారం

## -ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరుతోంది. బుధవారం తాండ్రాల మధులత అంజి దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇల్లు లేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు పక్కా ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షలను దశల వారీగా మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని పేర్కొన్నారు. నాచుపల్లి గ్రామంలో మొత్తం 50 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా, అందులో దాదాపు 40 ఇళ్లు నిర్మాణం పూర్తికి చేరుకున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. త్వరలోనే మిగిలిన ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, నాయకులు అంతడుపుల జలంధర్, చిర్ర చింటూ, అనుమాండ్ల అజయ్ రెడ్డి, రమణ రెడ్డి, గౌతమ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లెడ 'పాక్స్' చైర్మన్‌గా సందీప్ రావు బాధ్యతల స్వీకరణ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ కల్లెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా సందీప్ రావు బుధవారం తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాక్స్ చైర్మన్ల పదవీ కాలాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసు కున్న సంగతి తెలిసిందే. అయితే, ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, చైర్మన్ల పదవీ కాలాన్ని కొన సాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు తీర్పు నేపథ్యంలో సందీప్ రావు తిరిగి తన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా, సంఘం అభివృద్ధికి డైరెక్టర్ల సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ సీఈఓ శేఖర్, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్ అడ్మిషన్లు మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఏసీఈ గ్రూపుల్లో ప్రవేశాల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ప్రతి గ్రూపులో కేవలం 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయని కళాశాల వర్గాలు తెలిపాయి. పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగానే ఈ సీట్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించబడుతుంది. ఈ ప్రవేశాలకు ఎటువంటి దరఖాస్తు రుసుము లేదు, విద్యార్థులు ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు తెలంగాణ మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్ హెచ్ టిటిపిఎస్://టి జిఎంఎస్. తెలంగాణ. జిఓవి. ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

## జగిత్యాల వార్త

# రోడ్డెక్కిన మొక్కజొన్న రైతులు

## -పట్టణంలో నిలిచిన రాకపోకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల బీట్ లో మొక్కజొన్న కొనుగోలు సాగడం లేదని బుధవారం అన్నదాతలు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. రైతుల ఆందోళనతో జగిత్యాల పట్టణంలోని బీట్ చౌరస్తా నిజామాబాద్ జగిత్యాల రహదారిపై రాకపోకలు నిలిచిపో యాయి. గత 20 రోజుల క్రితం మొక్కజొన్న పంటను విక్రయించేందుకు జగిత్యాల బీట్ కు తరలించిన ఇంకా కొనుగోళ్లు చేయటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాల వర్షం వస్తే తమ పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి మొక్కజొన్న కొనుగోలు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. కాగా రైతుల ఆందోళనతో రహదారి స్తంభించిన విషయాన్ని తెలుసుకున్న జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించగా నిరసనను విరమించారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌నుని మర్యాదపూర్వకంగా కలిసిన మెడ్‌వేవ్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్య బృందం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల ఐఎంఏ హాల్‌లో నిర్వహించనున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను చైర్‌పర్సన్ బుధవారం ఆవిష్కరించారు. శిబిరానికి మున్సిపల్ సిబ్బంది, కార్మికులను కూడా స్క్రీనింగ్ కొరకు పంపించాలని కోరారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి, ప్రారంభ దశలోనే క్యాన్సర్ నిర్ధారణ చేసుకోవడం ద్వారా మెరుగైన చికిత్స పొందవచ్చని వైద్యులు తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమములో కమిషనర్ సత్య ప్రణవ్, డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డా. పులిగోళ్ళ హారిక మరియు తదితరులు ఉన్నారు

# హైకోర్టు తీర్పు మేరకు విధుల్లో చేరిన పాక్స్ పాలకవర్గం

చందుర్తి / ప్రభాతవార్త:

గతంలో రద్దు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాలను తిరిగి నియమించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా తిప్పని శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. కోర్టు తీర్పును అనుసరించి చైర్మన్‌తో పాటు పాలక వర్గ సభ్యులు గురువారం కొలువు తీరారు, ఈ సందర్భంగా చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ.. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో సహకార సంఘాలకు పూర్వ వైభవం వచ్చిందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలక వర్గం పని చేస్తుందని పేర్కొన్నారు. సంఘం పరిధిలోని రైతులకు అవసరమైన సేవలు, రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ డైరెక్టర్లు చింతపంంటి రామస్వామి, లచ్చయ్య, రవి సీఈఓ శ్రీ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు, అలాగే సనుగుల ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ కిషన్ రావు పాలకవర్గం కొలువు తీరింది



# సంక్షేమ పథకాలపై కార్మికులకు అవగాహన ఎంతో ముఖ్యం

## -- జిల్లా ఉప కార్మిక కమిషనర్ కోల ప్రసాద్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:** కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పై అవగాహన ఎంతో అవసరమని ఉమ్మడి జిల్లా ఉప కార్మిక కమిషనర్ కోల ప్రసాద్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా మేడే ఉత్సవాల్లో కార్మికులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రకాల కార్మికులు ఉంటారని, వారందరి ప్రయోజనం కోసం అనేక పథకాలు ప్రభుత్వాలు రూపొందించాయన్నారు. ఈ పథకాల వల్ల ప్రయోజనాలు ఎవరు పొందుతారు, ఎవరికి ప్రయోజనం అనే విషయాలు చాలా మందికి తెలియకపోవడం వల్ల వారు వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. కార్మికులు లేబర్ కార్డు తీసుకోవడం ఒకటే కాకుండా అది ఎన్ని రోజుల్లో రెన్యువల్ చేసుకోవాలి, రెన్యువల్ చేసుకోలేనప్పుడు దాని వల్ల ప్రయోజనాలు రావన్న విషయాన్ని కార్మికులకు తెలియజేయడం అధికారులతో పాటు కార్మిక సంఘ నాయకులకు బాధ్యత అని అన్నారు. అధికారులు, కార్మిక సంఘ నాయకులు సమిష్టిగా కార్మికుల సంక్షేమం కోసం పని చేయాలని అన్నారు. భవన నిర్మాణ రంగంలో అనేక మంది కార్మికులు పని చేస్తుంటారని, వారి సంక్షేమం కోసం 1998 సంవత్సరంలో తెలంగాణలో నిబంధనలు రూపొందించారని అన్నారు. మధ్యవర్తులు కాకుండా తామే నేరుగా తమ ప్రయోజనాల కోసం రావాలని కోరారు. కార్మిక సంఘ నాయకులు సైతం కార్మికులకు వచ్చే ప్రయోజనాలను వివరించాలని కోరారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఇంచార్జి కార్మిక శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కోయల్కార్ బాలాజీ, సామాజిక కార్యకర్త నలుబాల వేణు గోపాల్, రమేష్, తిరుపతి, రవీందర్, సాంబరాజు, మధుకర్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హిందువులు పవిత్రంగా భావించే గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గోవును జాతీయ జంతువుగా కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, ఇతర కేంద్ర శాఖ మంత్రులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశానని అన్నారు. అంగడి బజార్లో అమ్మడానికి తీసుకొని వచ్చిన ఆవులను తిరిగి తీసుకొని వెళ్ళిపొండని అంగడి బజార్ అధికారులు చెప్పాలని అన్నారు. ఇలా అయితే ఎవరు కూడా ఆవులను కొనుగోలు చేయరని, కనుక ఎవరు కూడా ఆవును కొనుగోలు చేయకుంటే ఎక్కడ కూడా ఘర్షణ కాదని, అందుకే కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని అన్నారు.



# పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు బార్ అసోసియేషన్ సన్మానం

**కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:** పదవీకాలం ముగిసిన జిల్లా కేంద్రానికి చెందిన ముగ్గురు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను కరీంనగర్ బార్ అసోసియేషన్ బుధవారం ఘనంగా సన్మానించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన




కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో అదనపు జిల్లా కోర్టుల్లో ప్రాసిక్యూటర్లుగా పనిచేసిన ఆరెల్లి రాములు,జూలూరు శ్రీరాములుతో పాటు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో పనిచేసిన గౌరు రాజిరెడ్డిల పదవీకాలం ముగియడంతో వారిని శాలువా మెమెంటులతో ఘనంగా సన్మానించారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ హాలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ పదవీకాలంలో వారి బాధ్యతల నిర్వహణ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శివకుమార్,సంయుక్త కార్యదర్శి సుంకే దేవకిషన్, కోశాధికారి బొజ్జ స్వామి,ఇతర కార్యవర్గ సభ్యులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఐఐటీ జేఈఈ(మెయిన్స్) ఫలితాలలో అల్ఫోర్స్ కు అద్భుత ర్యాంకులు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఐఐటీ జేఈఈ(మెయిన్స్) బిఆర్క్,బిప్లానింగ్ 2026ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారనిఅల్ఫోర్స్ విద్యాసంస్థచైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు.అందులోబి.ఆర్క్ లో ఎస్. శ్రీహిత 174 వ ర్యాంకుతో



అత్యున్నత స్థానంలో నిలువగా, పటేల్ అక్షయ 189, డి.తనుశ్రీ 227, వి.రితిక 287, ఎస్.ఆధ్య 319,టి. వెంకట నిహిత్ 903,సి. హెచ్. భీమ 1107,ఆర్. నేహగాయత్రి 1719, పి. శ్రీనిధి 1776, పి. హర్షిణి 2325, ఉమైరా సన్నున్ 2626, పి. అక్షయప్రియ 2786వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత పెంచారని తెలిపారు.బి ప్లానింగ్ లో ప్రణతి 858, పి. క్రిష 1281, ఎమ్. వివేక్ రెడ్డి 1554, ఎమ్. షాలిని 1757, రహీన్ ఉమేద 2448, జి. మహాలక్ష్మి ్మ 3053, ఆదిత్యలక్ష్మి ్మ 3122 వ ర్యాంకులు సాధించారనీ పేర్కొన్నారు.రాబోయే ఐఐటీ అడ్వాన్స్డ్ పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచేత కోచింగ్ ఇస్తున్నామని తెలిపారు.పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన,నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందన్నారు. రాబోయే ఐఐటీ అడ్వాన్స్డ్ పరీక్షలో కూడ అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీ లలో సీట్లు సాధిస్తారని అభిప్రాయపడ్డారు..ప్రతి సంవత్సరము ఐఐటీ,నీట్,ఈఎపిసిఈటి పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నారని పేర్కొన్నారు.ఈ ఫలితాలలో ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ చిన్నారులను,వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు.ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి

**జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాత వార్త:** విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, అంకితభావం అలవర్చుకుంటే జీవితంలో ఎటువంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి పేర్కొన్నారు. బుధవారం హుజురాబాద్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ, ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆమె తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదు...ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఏసిపి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు, పేదరికం చదువుకు ఎన్నడూ అడ్డంకి కాకూడదని, పట్టుదల ఉంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయికి మించి రాణించగలరని నిరూపించారని కొనియాడారు. ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమను తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, రేపటి పౌరులుగా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను ఏసిపి శాలువాలతో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. అనంతరం వారి భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉన్నత చదువుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కెరీర్ గైడెన్స్ గురించి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ధైర్యంగా ముందుకు సాగాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎస్ఐ స్వాతి, తిరుపతిలతో పాటు పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమను గుర్తించి అభినందించినందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఏసిపి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కరీంనగర్ వార్త

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు కలెక్టర్ అభినందనలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బాలసాధనం విద్యార్థినులను కలెక్టర్ చిత్రా మిశ్రా బుధవారం సాయంత్రం తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. తిమ్మాపూర్ కేజీబీవీ చదువుతున్న కే



సాధన 536 మార్కులు సాధించింది. స్కూల్లో ఫస్ట్ ర్యాంకు సాధించింది.అదేవిధంగా ఇదే స్కూల్లో చదువుతున్న హారిని 516 మార్కులు సాధించింది. ఆరేపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో చదువుతున్న కే హారినీ 298 మార్కులు సాధించింది. ఈ ముగ్గురు విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఉన్నత చదువులు చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి ్మ, జిల్లా సంక్షేమ అధికారి యం.సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ) దుర్దాన పర్వీన్, శాంత, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మార్కెటింగ్ సదుపాయాలు ఉపయోగించుకోవాలి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, కరీంనగర్ లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలు, సహకార సంఘాలు,ఎఫ్.పి.ఓల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు, అలాగే వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్టేట్ అబ్జర్వర్ పి.ఈశ్వరయ్య రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం అందిస్తున్న రుణ సదుపాయాలు, సబ్సిడీ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు సహకార సంఘాలు మరియు ఎఫ్.పి.ఓలలో సభ్యత్వం పొందడం ద్వారా ఉత్పత్తుల విక్రయంలో మెరుగైన ధరలు పొందవచ్చని తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి జె.భాగ్యలక్ష్మి ్మ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు,మార్కెట్ యార్డుల సేవలు, గిడ్డంగి సదుపాయాలు, రైతు బజార్లు,ఈమార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. రైతులు తమ ఉత్పత్తులను సరైన వేదికల ద్వారా విక్రయించడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చని పేర్కొన్నారు.



# మొక్కజొన్న కొనుగోళ్ళు వేగవంతం చేయాలి.....

**జమ్మికుంట కొనుగోలు కేంద్రంలో అన్నదాతల అరిగోస.....**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి..**

*.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి తాము పండించిన మొక్కజొన్న పంటను విక్రయించేందుకు వారం రోజులుగా జమ్మికుంట కొనుగోలు కేంద్రంలో రైతులు పడిగాపులు కాస్తున్నారని వెంటనే కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, లారీల కొరత సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం జమ్మికుంట కొత్త మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 29 న అట్టహాసంగా ప్రారంభించిన కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 10!! కూడా కొనుగోలు చేయలేదనీ, కొనుగోలు కేంద్రంలో రోజుల తరబడి అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారని, వెంటనే కొనుగోళ్ళు యుద్ధ ప్రాతిపదికన జరపాలని, తూకం వేసిన బస్తాలు లిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 30 వేల క్వింటాళ్ల మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి సిద్ధంగా అన్నదాతలు ఎదురుచూస్తున్నప్పటికీ మార్క్ పెడ్ అధికారుల నిరక్ష ్యల్గ వహించడం మూలంగా అన్నదాతలు. అరిగోశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిల్వ చేయడానికిగోడౌన్ సమస్య తీవ్రంగా ఉందని, రవాణా కోసం లారీల సమస్య ఉందని నిర్వాహకులు చెబుతున్నారని, సమస్యలు పరిష్కరించాల్సి న అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఒకవైపు వాతావరణ శాఖ అకాల వర్షాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నప్పటికీ కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. మార్కెట్లో కనీస సౌకర్యాలు పాలకవర్గం కల్పిస్తున్నప్పటికీ మార్క్ఫెడ్ సిబ్బంది తగినంతగా లేకపోవడం మూలంగా కొనుగోలు ఆలస్యం అవుతున్నాయని అన్నారు. వెంటనే తగినంత సిబ్బందిని నియమించి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. థంబ్ ఇంప్రెషన్ రాకపోవడం మూలంగా అనేక మంది రైతులు తాము పండించిన పంటను మద్దతు దరకు అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.మండలానికి ఒక మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లలో సరిపడా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఏలాంటి పైరవీలకు, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా ప్రాధాన్యత క్రమంలో కొనుగోలు చేయాలని కోరారు.కనీస మద్దతు ధరకు, బహిరంగ మార్కెట్లో ధరకు సుమారు క్వింటాల్ కు 700 వ్యత్యాసం ఉండడంతో మధ్య దళారులు రైతులను మభ్యపెట్టి దోచుకుంటున్నారన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా, రైతులకు అండగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్, మండల అధ్యక్షుడు కాయిత లింగారెడ్డి, కోశాధికారి లింగంపల్లి శ్రీని వాస్, రైతులు గుండారపు కుమారస్వామి,ఉష్కెమల్ల సంజీవ్, సమ్మయ్య, భూమి రెడ్డి, రజిత, రాజిరెడ్డి, రాజేశ్వరరావు, మల్లయ్య, పాల్గొన్నారు.



## రైతులకు అండగా ఉంటాం...

**వొడితల ప్రణవ్.. కన్నీటి పర్యంతమైన రైతులను ఓదార్చిన ప్రణవ్ బాబు.**

*జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:*

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని, వావిలాల నుండి వంతడుపుల వెళ్ళే రహదారిలో జరిగిన ప్రమాదం తెలిసిన వెంటనే అధికారులను రైతులను ఆదుకోవాలని ఆదేశించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు. బుధవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రైతులతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను, పంట నష్ట పోయిన తీరును రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ ను చూడగానే రైతులు కంటతడి పెట్టగా వారిని ఓదార్చారు. ఇది పూర్తిగా రైతు ప్రభుత్వమని రైతులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన నష్ట పరిహారం అందేలాగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ అర్జున్, తనుగుల గ్రామ సర్పంచ్ కిరణ్, వార్డ్ సభ్యులు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు మెలుగురీ సదయ్య, డైరెక్టర్లు, మండల, పట్టణ అధ్యక్షులు పరశురామ్, రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, సీనియర్ నాయకులు దేశిని కోఠి, రాకేష్ రెడ్డి, సాయిని రవి, పూరేళ్ళ రాకేష్, పొనగంటి మధు, నాగేంద్ర లతో పలువురు పాల్గొన్నారు.



## ప్రజల రక్షణకే గ్రామ దేవతల ప్రతిష్ఠ.....

*వీణవంక, ప్రభాత వార్త :*

గ్రామ ప్రజల రక్షణ కోసమే గ్రామ దేవతల ప్రతిష్ఠ నిర్వహించబడిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వీణ వంక మండలం చల్లూరు...గొల్లపల్లి గ్రామాల్లో గత నాలుగు రోజులుగా భూలక్షి ్మ మహాలక్షి ్మ,బొడ్రాయి,పోచమ్మ తల్లి,నాగదేవత ప్రతిష్ఠ మహోత్సవం లో భాగంగా బుధవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు,గ్రామస్థుల విరాలాలతో ఏర్పాటు చేసిన విగ్రహాలను గ్రామాల ప్రజల సమక్షంలో వేదపండితుల,పూజారుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ఠలు వైభవంగా జరిగాయి.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రామదేవతల ను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లూరు,గొల్లపల్లి గ్రామాల ప్రజలకు గ్రామదేవతల తో పాడిపంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో ఉంటారని ,ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,మాజీ సర్పంచులు లక్షీ ్మ మళ్ళా రెడ్డి,నారాయణ,జ్యోతి రమేష్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## రెమెడియల్ తరగతులను సందర్శించిన ఇంటర్మీడియట్ విద్యాధికారి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఇంటర్మీడియట్ విద్యాధికారి వి. ఆంజనేయ రావు బుధవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న రిమెడియల్ తరగతులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం కావాలని, కొన్ని కారణాల వలన ఒకటి లేదా రెండు సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించలేక పోయారని, అందుకు బాధ పడకూడదని, నిరుత్సాహ పడకూడదన్నారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా వారం రోజులు పట్టుదలతో చదివి ఉత్తీర్ణత సాధించాలని, తద్వారా డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశం పొందాలని అన్నారు. విద్యార్థులకు ప్రాధాన్యత కలిగిన ప్రశ్నలు, సమాధానాలు ఇవ్వాలని అధ్యాపకులకు సూచించారు. తద్వారా కళాశాల అడ్మిషన్లు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ బల్బీర్ సింగ్, కళాశాల అధ్యాపకులు ప్రసాద్, మల్లారెడ్డి, విజయేందర్ రెడ్డి, మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## ఆదర్శ రైతులకు సన్మానం.....

**రైతులు పండించిన పంటలను మార్కెట్ యార్డులో విక్రయించి**

**మద్దతు ధరలు పొందాలి.....**

**మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం...**

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

రైతులు పండించిన పంటలను మార్కెట్ యార్డుల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు.జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన “99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు కార్యక్రమం” తెలంగాణ



వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట కాటన్ మార్కెట్ లో నిర్వహించారు.అందుకు గాను రైతు వారోత్సవంలో భాగముగా “వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు” అనే అంశములపై రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ఆదర్శ రైతులను శాలువాలతో ఘ్ననగా సన్మానించారు.రైతులకు మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు వాటర్ బాటిళ్ళు పంపిణి చేశారు. మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులకు కావాలసిన అన్ని సౌకర్య సదుపాయాలు మార్కెట్లో కల్పించబడినవని తెలిపారు.రైతులు వారి సరుకులను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డ్ కు వచ్చు క్రమంలో లేదా మార్కెట్లో అమ్ముకొని ఇంటికి వెళుతున్న క్రమంలో ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగి రైతు చనిపోతే రూ. ఒక లక్ష, లేదా శాశ్వత అంగవైకల్యం అయితే రూ.75 వేలు, తాత్కాలిక అంగవైకల్యం జరిగినట్లయితే రూ. 25 వేల బీమా సౌకర్యం మార్కెట్ కమిటి ద్వారా అందించబడునని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం,కార్యదర్శి ఎన్ రాజా, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఎగ్గేటి సదానందం, శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్, రాజేశ్వర రావు, సురేష్, దీక్షి త్, శ్రీనివాస్ రెడ్డి, రషీద్ పాషా, తిరుపతి, శ్యామ్ కుమార్, శ్రీనివాస్ కేడిసిసి బ్యాంక్ సిబ్బంది, ప్యాక్స్ సిబ్బంది, సహకార బ్యాంక్ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది, వ్యాపారస్తులు, హమాలీ, దాడువై కార్మికులు,మహిళా కూలీలు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ను సన్మానించిన మెప్మా సిబ్బంది.

*జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:*

నూతనంగా జమ్మికుంట కమిషనర్ గా వచ్చిన గుట్టల మల్లికార్జున స్వామిని మెప్మా సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. బుధవారం మెప్మా సిబ్బందితో మెప్మాలో ఉన్న సంఘాలు, అర్పిలు, సంఘాల టార్గెట్, అచివ్మెంట్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ కలిసి కట్టుగా పనిచేసి జమ్మికుంటను రాష్ట్ర స్థాయిలో నిలపాలన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, టిపిబివో దీపిక మెప్మా సీ.ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల, పలువురు వార్డు ఆఫీసర్లు, బిల్లు కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.



# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మను ముద్రించాలి

**-ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు**

**లింగమల్ల శంకరయ్య**



పెద్దపల్లి, ప్రభాతవార్త:
దేశంలో చలామణిలో ఉన్న కరెన్సీ నోట్లపై రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహానీయులైన పూలే, సావిత్రి బాయి, అంబేద్కర్ జీవిత చరిత్రలతో పాటు, రాజ్యాంగంలోని అంశాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా పాఠ్యాంశాలలో చేర్చాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించేందుకు ఒత్తిడి తెచ్చేలా ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అదే విధంగా నిట్టూర్ పాఠశాలలో జరిగిన దురదృష్ట సంఘటన చాలా బాధాకరమని, ఈ ఘటన యావత్ ఎస్సీ, ఎస్టీ కులాల వారి మనోభావాలు దెబ్బతీసాయన్నారు. నిట్టూరు కేసు చాలా పెద్దదని, దీని పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. నిట్టూరు సంఘటనను ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు అసెంబ్లీ, పార్లమెంట్లో లేవనెత్తి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ సంస్కృతిక రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి, సొసైటీ రాష్ట్ర కార్యదర్శి క్యాదాసి రాజేశం, సొసైటీ జిల్లా అధ్యక్షులు బుల్లయ్య, సొసైటీ నాయకులు మట్ట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఎం మోదీ ప్రజాగ్రహ సభ విజయవంతం చేయాలి

ప్రతి బూత్ నుంచి ప్రజల సమీకరణ లక్ష్యం

మండల స్థాయిలో బీజేపీ బలోపేతానికి కసరత్తు

మీసా అర్జున్ రావు, కందుల శ్రీనివాస్



**సుల్తానాబాద్,ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజలతో అనుసంధానం పెంపుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు మీస అర్జున్ రావు మాట్లాడుతూ, ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాగ్రహ సభను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుమారు రూ.7 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో ఈ సభకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో సమన్వయం చేసి ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు, యువమోర్చా, మహిళా మోర్చా సభ్యులు సమిష్టిగా కృషి చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు దొంగల శ్రీనివాస్ రెడ్డి, వీరగోని కిరణ్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మెందె శంకరయ్య, వడ్లకొండ శశి వర్ధిన్, పొన్నం శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, మెంగాని రామకృష్ణ, సుద్దాల రాంచంద్రం, దాసరి చందు పటేల్, సాయి, పెరక రమేష్ పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో రైతు వారోత్సవాలు

పంట రుణాలు, పంట బీమా, భూసార పరీక్ష చేయించుకోవాలి

**ఓదెల, ప్రభాతవార్త:**ఓదెల మండలం లో గుంపుల గ్రామంలో రైతు వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు



అలాగే పోత్కపల్లి రైతు వేదిక లో రైతు వారోత్స వాల్లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అలాగే అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో , కేడీసీసీ బ్యాంకు మేనేజర్ కుమారస్వామి మాట్లాడుతూ రైతులు 202627 ఆర్థిక సంవత్స రానికి పంట రుణాలు సకాలం లో తీసుకోవాలి అన్నారు పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలం లో చెల్లించాలి నీటి సదుపాయం కలిగిన వరి పంటకు 48000/ రూ., మొక్కజొన్న కి 38000/ రూ., వర్షాధారిత ప్రత్తి పంట కు 50000/ రూ. ల రుణ పరిమితి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, రైతు సోదరులు, ఈ వేసవి లో ప్రతి రైతు తప్పకుండా భూసార పరీక్షలు చేసుకోవాలి అని సూచించారు రైతులు పొదుపుగా రసాయన ఎరువుల వాడకం ద్వారా పెట్టుబడి తగ్గడమే కాకుండా అధిక దిగుబడులు మరియు భూసారం పెరుగుతుంది అన్నారు 8రకాల సన్నాలు బిపిటి5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటి, జై శ్రీరామ్, కేఎన్ఎం1638, డబ్ల్యూ జి ఎల్44, 962, జేజిఎల్ 1798 సాగు చేయాలని అన్నారుఈ సందర్భంగా పాక్స్ చైర్మన్ మాట్లాడుతూ, యాసంగి పంట కొనుగోళ్ల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. పాక్స్ డైరెక్టర్ మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులు, సకాలం లో, సరైన విత్తన రకాలు సాగు చేస్తూ అధికారుల, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటిస్తూ వ్యవసాయం లో అధిక దిగుబడుల సాధించాలని కోరారు జీలకుంట సర్పంచ్ రాగిడి మంగశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులు తమ పంటలకు పంట భీమా చేసుకోవాలని సూచించారు తద్వారా రైతులకు ప్రకృతి వైపరీత్యాల సమయం లో ఉపయోగపడుతుందని తెలిపారు అనంతరం రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో పోత్కపల్లి సర్పంచ్ సారమ్మ కొమురయ్య, కోమీరే గ్రామ సర్పంచ్ గోలి లింగ రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ డి రాజన్న, మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ , మండల వ్యవసాయ అధికారి భాస్కర్, ఏఈఓ మోనిక, హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, పాక్స్ సీఈవో అంజిరెడ్డి, మంగళ శ్రీనివాస్, గుంపులలో శాస్త్రవే త్తలు డాక్టర్ తిరుపతి ,డాక్టర్ రాణి ,కిరణ్ గ్రామ సర్పంచ్ ఊరకొండ సమ్మక్క, వినయ్ ఉప సర్పంచ్ రాములు తదితరులు, రైతులు పాల్గొన్నారు

## మదర్ థెరెస్సా ఇంజనీరింగ్ కళాశాల వారిచే ఇన్ఫోమాటిక్ రీసెర్చ్ ల్యాబ్స్ యొక్క ఎంవోయూ ఒప్పందం

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:
మదర్ థెరెస్సా ఇంజనీరింగ్ కళాశాల వారిచే ఇన్ఫోమాటిక్ రీసెర్చ్ ల్యాబ్స్ ఎంవోయూ కుదుర్చుకున్నాయి. ఈ ఎంవోయూ వలన మదర్ థెరెస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఇన్ఫోమాటిక్ రీసెర్చ్ ల్యాబ్ యొక్క అన్ని రిసోర్సెస్ మరియు వర్క్ షాప్‌లు ఉపయోగించుకునేందుకు అనుమతింపబడు తారు. ఇందులో భాగంగా కళాశాల డైరెక్టర్ ఏ.నవత గారు, ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ గారు మరియు ఇన్ఫో మాటిక్ రీజినల్ హెడ్ వంశీకృష్ణ కనగల గారు ఎంవోయూ కుదుర్చుకున్నారు. కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్ , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులుమరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## అకాల వర్షం తో రోడ్లపై చెట్లు కూలిపోవడంతో పోలీసుల అప్రమత్త చర్యలు

ఘటన స్థలాలను సందర్శించిన పోలీస్ కమీషనర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో ప్రభాతవార్త



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అకాల గాలి వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో చెట్లు రోడ్లపై కూలిపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. పోలీస్ అప్రమత్తంగా ఉండి చెట్లను తొలగించి వాహనాల రాకపోకలకు, వాహనదారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎం. భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ కలిసి క్షేత్ర స్థాయిలో మంచిర్యాల, హాజీపూర్, లక్షెట్టి పేట, దండేపల్లి వెళ్లే రహదారిపై పడిపోయిన చెట్లను పరిశీలించి, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు గ్రామస్తుల సహకారంతో వాటిని తొలగించడం జరిగింది. అనంతరం సీపీ స్వయంగా దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, సిబ్బందితో సమావేశమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. అదేవిధంగా, కోత్తూరు గ్రామ బస్టాప్ ప్రాంతంలో గోడ కూలి ఇద్దరు మృతి చెందిన ఘటన, అలాగే గంపలపల్లి గ్రామ శివారు ప్రాంతంలోని సామిల్‌లో గోడ కూలి ఇద్దరు మరణించిన సంఘటనల స్థలాలను సీపీ గారు సందర్శించారు. ఈ సందర్భంగా సంఘటనల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని, వాతావరణ మార్పుల సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

## పంట మార్పిడితో అధిక లాభాలు :ఏవో

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:
రైతులు పంట మార్పిడితో అధిక లాభాలు ఉంటాయని శాస్త్రవేత్త వినోద్ మండల వ్యవసాయ అధికారి సంధ్య అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పాలనలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కూనారం గ్రామాల్లోని రైతు వేదిక లో ఈనెల 4 నుండి 9 వరకు జరిగే రైతు వారోత్స వాలలో పాల్గొని వారు మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి రైతులకు పలు సూచనలువివరించారు. కొయ్యలు కాల్చడం వలన జరిగే నష్టాలు, కలియ దున్నడం వల్ల జరిగే లాభాలు,నేల ఆరోగ్య పరిరక్షణకు : తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తరణ చేయాలని, ఆరుతడి పంటల పెంపుదల, అనవసర ఖర్చులు తగ్గింపు, పంట మార్పిడి రసాయన పద్ధతులనుపాటించాలని,ఎరువులు వాడకం తగ్గించి,అధిక లాభాలు ఉంటాయని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటలు సేంద్రియ ఎరువులు వులు వాడడం వలన వినియోగించుకోవాలని, వాటి వలన అధిక లాభలు ఉంటాయని సూచించారు. తెలంగాణ సోనా, కూనారం వరి 02(కే ఎన్ ఎమ్ 1638), సిద్ధి (డబ్ల్యూ జి ఎల్ ), ఎచ్ ఎమ్ టీ సోనా, జైశ్రీరామ్ లాంటి వరి విత్తనాలను రైతులు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, తాసిల్దార్ డాక్టర్ రాముడు, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులు ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇప్పటికైనా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలను మానుకోవాలి

**మల్యాల/ ప్రభాతవార్త**

సహకార సంఘాల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా కోర్టులో ప్రజాస్వామ్యం గెలిచిందని ఇకనైనా ప్రభుత్వం రైతు సంక్షేమానికి మూల స్తంభమైన సింగిల్ విండోలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపే విధానాన్ని కొనసాగిస్తూ రైతుల సంక్షేమానికి పాటుపడాలని మల్యాల మండలం నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ బోయిన్పల్లి మధుసూదన్ రావు అన్నారు, బుధవారం నాడు ఆయన పాలకవర్గంతో కలిసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడు తూ,



ప్రభుత్వం సింగిల్ విండోల పదవులను నామినేటెడ్ చేసేందుకు ఎన్ని కుట్రలు పన్నినా కూడా రైతులు పాలకవర్గాల నుండి తీవ్ర వ్యతిరేకం వచ్చినా కూడా ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు పోయిందని విమర్శించారు, రైతులకు సకాలంలో సేవలు అందించేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వారే న్యాయం చేసేందుకు బాధ్యతలు , రైతులకు హక్కు కలుగుతుందని అన్నారు, సహకార సంఘాల వ్యవస్థ బలోపేతానికి మూలమైన సింగిల్ విండోలను నామినేటెడ్ పదవులతో నిర్వీర్యం చేయాలనుకున్న ప్రభుత్వ విధానం కు కోర్టు మొట్టికాయ కొట్టిందని, పాలకవర్గాలను నామినేటెడ్ భర్తీ కాకుండా,ఇప్పటికైనా ఎన్నికల నిర్వహించి రైతుల కోసం పాటుపడాలని ఆయన కోరారు,

# ధాన్యం తరుగు కోతలకు ఎమ్మెల్యే సత్యం బాధ్యత వహించాలి

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి**

**గంగాధర,ప్రభాతవార్త:**

చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఖితరుగుఖి పేరుతో అదనపు ధాన్యం తూకం వేస్తున్న దోపిడీకి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గంగాధర చౌరస్తాలో బీజేపీ మండల అద్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు బీజేపీ నాయకులు రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ లు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై నిప్పులు చెరిగారు. నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే ఖిబిగ్రేడ్ఖిగా మారుస్తూ, క్వింటాల్‌కు రూపాయలు 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు. చొప్పదండి నియోజకవర్గంలో రైతులను నిలువునా ముంచే కొత్త తరహా దోపిడీకి తెరలేపారని ఆయన ఎద్దేవా చేశారు. ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, దీనివల్ల 17



ఉండాల్సిన తేమ శాతం 11 కి పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాల్‌కు అదనంగా 6 కిలోల ధాన్యాన్ని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌సీఐ నిబంధనల కంటే తాలు తక్కువగా ఉన్నప్పటికీ, అధికార పార్టీ అండతో మిల్లర్లు చెలరేగిపోతున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో ఏ ఒక్క తహసీల్దార్ కూడా కొనుగోలు కేంద్రాలను సందర్శించకపోవడం వెనుక ఉన్న మర్మమేంటని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో సంచికి 56 కిలోల తరుగు తీసి రైతులకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు అదే పని చేస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎలాంటి తరుగు కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి. కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను వెంటనే రెట్టింపు చేయాలి. నాణ్యమైన ధాన్యాన్ని బిగ్రేడ్ కింద కొంటున్న మిల్లర్లపై, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చేయాలి. రైతు ప్రయోజనాలను గాలికొదిలేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో అన్నాడి కృష్ణారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, వైద రామానుజం బీజేపీ జిల్లా కోశాధికారి, పేరుక శ్రవణ్ కుమార్ అసెంబ్లీ కన్వీనర్, దూలం కల్యాణ్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు, కోల అశోక్ మాజీ మండల అధ్యక్షులు, ఎడవల్లి శశిధర్ రెడ్డి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు తూమ్ నారాయణ, సర్పంచులు మల్యాల వినయ్ సాగర్, గుండెల్ని మల్లేశం, గంకిడి చంద్రారెడ్డి, ఉప సర్పంచులు గుండారపు మధు, గాలిపెల్లి శ్రీనివాస్, చంద్రశేఖర్, జిల్లా నాయకులు వినుకొండ నరసింహారెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు ఆకుల మనోహర్, మండల నాయకులు రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్ ,బొమ్మ కంటి రాజిరెడ్డి,గుండె వెంకటేష్ సుద్దాల వంశీకృష్ణారెడ్డి,పృథ్వి గౌడ్, దయ్యాల ప్రణయ్, పుల్కం లక్ష్మణ్, రావుల సత్యనారాయణ, రేగుల భార్గవ్, గరిగంటి సుమన్, సుంకరి అనిల్, వోడ్నాల రాజు, బత్తిని శ్రీధర్, దాసరి ఆంజనేయులు, తుమ్ కరుణాకర్, పలమారి శ్రీనివాస్ ,సర్వ వినోద్, చిందం ఆంజనేయులు దేశెట్టి శ్రీనివాస్, మిట్ట గోపి, వేముల గంగన్న, తదితరులు పాల్గొన్నారు

# రసాయన ఎరువులు తగ్గించి...సేంద్రీయ ఎరువులు వాడాలి

**చొప్పదండి,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే పేరుతో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించగా అందులో భాగంగా మండలంలోని ఆర్నకొండ రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి రైతులకు పలు సూచనలు అందించారు. యూరియా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ వ్యవసాయం



వైపు అడుగులు వేయాలని ,మోతాదుకి మించి ఎరువులను వినియోగించడం వల్ల భూసారం దెబ్బతిని మానవుల ఆరోగ్యం క్షీణిస్తుంది. సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులు మొగ్గు చూపాలని తెలియజేయడం జరిగింది. చొప్పదండి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించి అందరూ భూసార పరీక్షలు చేసుకోవాలని సూచించారు.పంట మార్పిడి చేయాలని, ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యతను, దాని లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి, సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారిని మమత, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# రైతుల కు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు త్వరితగతిన చేపట్టేలా చర్యలు

**చొప్పదండి,ప్రభాతవార్త:**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి పాలకవర్గం బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షులుగా వెల్మ మల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మల్లారెడ్డి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కొనుగోళ్ళు త్వరగా జరిపిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వడ్ల కొనుగోళ్ల పై తూకం పై హమాలీలతో చర్చించి ధాన్యం తొందరగా తూకం వేసేలా చూడాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని హమాలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, మంగళారపు మల్లారెడ్డి, నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, బండారి కొమురయ్య, రేవల్లి బాలయ్య, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## సహకార సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**చొప్పదండి,ప్రభాతవార్త:**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కాల పరిమితి ఫిబ్రవరి 14, 2024 ముగిసినందున, పదవీ విరమణ చేసిన పాలక వర్గంకు, 6నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం పొడిగించింది. మళ్ళీ పొడిగించాలని పాలక వర్గాలు కోరగా పొడిగింపు చేయక రద్దు చేశారు. దీంతో పాలకవర్గాలు కోర్టు ను ఆశ్రయించాయి. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఏప్రిల్ 29, 2026 ఉత్తర్వులు ప్రకారం సహకార సంఘాల రాష్ట్ర రిజిస్ట్రార్ ఆదేశాల ప్రకారం, ఫిబ్రవరి 14, 2024 న పదవీ విరమణ చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, పాలకవర్గ సభ్యులు తిరిగి తమ బాధ్యత లు స్వీకరించుటకు వారికి సమాచారం అందించి, వారు పదవీ బాధ్యతలు స్వీకారం చేయునట్లు చర్య లు తీసుకొని జిల్లా సహకార అధికారి కరీంనగర్ కు నివేదిక సమర్పించాలని ఆదేశాలు రావటం తో బుధవారం చొప్పదండి సహకార సంఘం లో చైర్మన్ తో పాటు పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేసినట్లు సంఘం సి ఇ ఒ కళ్ళెం తిరుపతి రెడ్డి తెలిపారు. చైర్మన్ వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల కు సేవ చేసేందుకు అవకాశం దక్కడం ఆనందంగా ఉందని తెలిపారు. మరింత బాధ్యత తో రైతుల కు సేవ చేస్తామని మల్లారెడ్డి పేర్కొన్నారు.

## పద్మశాలి ముద్దు బిడ్డలకు సన్మానం



**చొప్పదండి,ప్రభాతవార్త:**

రాష్ట్రప్రభుత్వం ఇటీవల విడుదల చేసినా 10వ తరగతి ఫలితాల్లో పద్మశాలి ముద్దు బిడ్డులు అత్యుత్తమ ర్యాంకులు సాదించిన సందర్భంగా బుధవారం చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి విద్యార్థిని విద్యార్థులను స్థానిక భక్త మార్కండేయ దేవాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమల్లో చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పచ్చునూరి తిరుపతి, యువజన సంఘం అధ్యక్షుడు అనుమల్ల సత్యం, పట్టణ సంఘం, ప్రధాన కార్యదర్శ వల్లాల జగన్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, సబ్ కమిటి చైర్మన్ ఎన్నం మునిందర్, దండే రాజయ్య, జాయింట్ సెక్రటరీ దూస రాము, ఉపాద్యక్షులు దూస శంకర్,బొద్దుల వెంకటేశం, అనుమల్ల రమేష్, అనుమల్ల లక్ష్మిరాజం, జక్కని మల్లేశం, వల్లాల మహేష్, యువజన సంఘం ఉపాద్యక్షులు కళ్యాణడపు శ్రీనివాస్, కస్తూరి వెంకటసాయి, యువజన సంఘం ముఖ్య సలహాదారుడు మంచికట్ల మల్లేశం తో పాటు కుల బాంధవులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్దుట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**మల్యాల/ ప్రభాతవార్త**

మండలంలోని మద్దుట్ల సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల తహసిల్దారు శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సంకుర్తి తిరుపతి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు లతో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా కేంద్రాలకు వచ్చిన ధాన్యం , కొనుగోలు జరిపిన ధాన్యం వివరాలను తెలుసుకొని రైతులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన కొనుగోలు జరిపి మిల్లులకు తరలించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు, కార్యక్రమంలో గిర్దవర్ తిరుపతి, వార్డు మెంబర్ శ్రీనివాస్, రైతులు మధు, రమేష్, ప్రభాకర్, గంగారాం పాల్గొన్నారు

# రైతు సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

వెంటనే వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

నిజామాబాద్ క్రాస్ రోడ్ వద్ద రైతులు,బిఆర్ఎస్ నాయకుల ధర్నా, రాస్తారోకో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కల్లాల్లో పేరుకుపోయిన వరి ధాన్యం కొనుగోలు చేయడంలో జరుగుతున్న జాప్యంపై రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కోనరావుపేట మండల నిజామాబాద్ క్రాస్ రోడ్ వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు.వరి పంటను పండించేందుకు రైతులు ఆరుగాలం కష్టపడ్డప్పటికీ, సరైన సమయంలో ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లాల్లో ధాన్యం పేరుకుపోవడంతో పాటు వర్షాలు పడితే పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆరెస్ నాయకులు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ సక్రమంగా ధాన్యం తీసుకోవడం లేదని విమర్శించారు. అధికారుల నిరక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వెంటనే అన్ని కేంద్రాల్లో కొనుగోళ్లు వేగవంతం



చేయాలని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ధర్నా కారణంగా అరగంటసేపు రహదారి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ అధికారులు అక్కడికి చేరుకుని రైతులు నాయకులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, సర్పంచులు మల్యాల స్వామి దాసు, మల్లేశం, బిఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంగసాని రమణారెడ్డి,నేతలు అనుపాటి భూంరెడ్డి, గోపు ప్రతాప రెడ్డి , నవీన్, రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ..సొంతింటి కల సాకారం

## -విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వ్తేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి లబ్ధిదారులను అభినందించారు. కొత్త ఇల్లు పొందిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన వస్త్రాలను అందజేశారు.ఈ గృహప్రవేశ కార్యక్రమంలో లబ్ధిదారులు బండి పద్మ రజనీకాంత్ గృహప్రవేశం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో సర్పంచ్ చింతపంటి మల్లేశం, రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఉపసర్పంచ్



వినోద్ మరియు సోయినేని కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద కుటుంబాలు గౌరవప్రదంగా జీవించేందుకు సొంతింటి అవసరం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన, సౌకర్యవంతమైన నివాసం కల్పించడం ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాస సమస్యలను పూర్తిగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాజన్న క్షేత్రంలో పరిశుభ్రతే లక్ష్యం

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న క్షేత్రంలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు బుధవారం ఉదయం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు సందర్శించే రాజన్న పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పారిశుధ్య పనుల్లో సిబ్బంది కానీ, అధికారులు కానీ అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. సానిటేషన్ సిబ్బంది కేటాయింపులు, పనుల ప్రగతిని ఆరా తీస్తూ, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని సూచించారు. వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని పుల్కం రాజు పేర్కొన్నారు. భక్తులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేస్తూ, పారిశుధ్య కార్మికులను మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.

# ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త:

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారువేములవాడ పట్టణ పరిధిలో ఉన్న పలు రైస్ మిల్లులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్ ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేస్తూ, మిల్లర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. తూకాల్లో తేడాలు లేదా రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు



జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిస్తూ, లారీలు,వ్యాన్లు, అవసరమైతే ట్రాక్టర్లను కూడా వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు

# చందుర్తి సిఐ గా రవీందర్

**చందుర్తి / ప్రభాతవార్త:** చందుర్తి సీఐగా కట్ల రవీందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చందుర్తి సిఐగా పనిచేసిన వెంకటేశ్వర్లు డీఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో హైదరాబాద్ లో టీ జి సి ఎస్ బి లో డిప్యూటేషన్ ప్రతిపాదికన విధులు నిర్వహిస్తున్న రవీందర్ చందుర్తి సర్కిల్ కార్యాలయంలో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్, పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.



వేములవాడ వార్త

# పంట మార్పిడితోనే అధిక దిగుబడులు

మండల వ్యవసాయ అధికారి దుర్గారాజు



**కోనరావుపేట ప్రభాతవార్త:**పంట మార్పిడితోనే అధిక దిగుబడులు సాధించడంతోపాటు సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు, అన్నారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో లోని రైతు వేదికలో నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరాం అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఏవో దుర్గారాజ్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకంతో సాగు ఖర్చులు తగ్గించడం తో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడడం పంట మార్పిడి పాటించడం సుస్థిరాదాయాన్ని పొందండని సాగునీటి ఆదా చేయండి భవితలకు అందించండి సేంద్రీయ పద్ధతుల పాటించండి ఆరోగ్యకరమైన ఆస్వాదించండి అవసరం మేరకు రసాయన వినియోగించుకోవాలని ప్రకృతిని రక్షించండి అని అన్నారు అదేవిధంగా రాబోయే వానకాల సీజన్లో వరి సాగు చేసే రైతులు తప్పనిసరిగా సన్న రకాలు సాగు చేయాలని తద్వారా ప్రభుత్వం అందించే బోనస్ లబ్ది పొందాలని ఆయిల్ ఫామ్ సాగు వైపు మల్లాలని సూచించారు ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మధుకర్ సర్పంచ్లు కాశీరాం పశువుల. పోచయ్య . స్వామి దాస్ సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి మాందాల లింబయ్య కేడీసీసీ బ్యాంకు మేనేజర్ దేవరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవానికి ముస్తాబైన సాయిబాబా ఆలయం

నేడు ఆలయంలో ప్రత్యేక పూజలు

చందుర్తి / ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో గల సాయిబాబా ఆలయం వార్షికోత్సవానికి ముస్తాబైంది, ఇదే గ్రామానికి చెందిన పుల్లూరి భూమయ్య ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవాన్ని జరుపుతున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది, ఆలయ 34వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు, భూమయ్య తనయుడు పుల్లూరి మల్లేశం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు, వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో గురువారం హోమం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు, ఆలయ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు, సాయిబాబా వార్షికోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని పుల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు.

# కొలనూరులో పొలం బాట

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు పొలంబాట కార్యక్రమం దోహదపడుతుందని సర్పంచ్ జలగం అరవిందరావు అన్నారు. బుధవారం మండలంలోని కొలనూరు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు క్షేత్రస్థాయిలోనే అధికారులు పరిష్కరించేందుకు పొలంబాట పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మంథని వార్త

# తెలంగాణలో కూడా బిజెపిదే అధికారం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**మంథని ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీ అధికారం చేపడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మంథని లో బిజెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అస్సాం పశ్చిమబెంగాల్ పుదుచ్చేరిలో జరిగిన ఎన్నికలే నిదర్శనం అని అన్నారు. ప్రజలు ఇతర పార్టీలు ఎన్ని ప్రలాభాలకు గురిచేసిన నరేంద్ర మోడీ నాయకత్వం బిజెపి సేవలను,గుర్తించి భారీ మెజార్టీతో బిజెపి అధికారం లోకి రావడం జరిగిందన్నారు. మమతా బెనర్జీ రాక్షసాపాలనా ను ప్రజలు ఛీకొట్టి, దేశ ద్రోహులకు స్థానం లేకుండా బెంగాల్ ప్రజల తీర్పు యావత్ దేశానికి ఆదర్శం గా నిలచారు, ఒక్క సాధారణ మహిళను కూడా ఎమ్మెల్యే గా గెలిపించిన ఘనత బీజేపీ కె దక్కుతుందని, కాంగ్రెస్ ఏ రాష్ట్రములో కూడా ఉనికి నిలుపుకోలేకపోయింది.. యువత దేశానికి ఆదర్శం ఐదు రాష్ట్రాల్లో జరిగిన యువత ప్రధాన పాత్ర పోషించడం జరిగిందన్నారు. డబ్బు మద్యం ఏవి కూడా గెలవలేకపోయాయి దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. అందుకే నరేంద్ర మోడీ అభివృద్ధిని దేశమంతటా విస్తరించడానికి బిజెపికి ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్,బోగోజు శ్రీనివాస్,రాపర్తి సంతోష్, పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్, పట్టణ జనరల్ సెక్రెటరీలు సామల అశోక్, ఎడ్ల సాగర్, మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు కారంగుల రాజశేఖర్, సీనియర్ నాయకులు బోయిని నారాయణ, వోజ్జల మురళి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామోజు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, పాల్గొన్నారు.



## త్రీడి ఆర్ట్ ను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రభాత వార్త :**

టాస్క్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్ ను చూసి మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ ఎంతగానో మెచ్చుకొన్నారు. బుధవారం టాస్క్ కేంద్రం ప్రారంభం సందర్భంగా శివరామకృష్ణ వేసిన త్రి డి చిత్రం అందరిని ఆకట్టుకుంది. మంథనిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన టాస్క్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో త్రీడి ఆర్ట్ ను కూడా నేర్పించి, ఆసక్తి ఉన్నవారిని త్రీడి ఆర్ట్ టీచర్స్ గా తయారు చేసి, ఉపాధి కల్పించే విధంగా ప్రణాళిక చేస్తున్నట్టు కృష్ణ తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా త్రీడి ఆర్ట్ ను మంథని నుంచే నేర్పించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు కృష్ణ తెలిపారు. తెలంగాణలో ఇలాంటి విద్య నైపుణ్యాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని ఒక ధృడ సంకల్పంతో



మంథని ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఆవిష్కరించడం జరిగిందని ఐటి శాఖ మంత్రి తెలియజేశారు. రానున్న రోజుల్లో త్రీడీ ఆర్ట్ ని కూడా తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి విద్యార్థులకు సరైన శిక్షణ అందించి ప్రతిభావం తులుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభు త్వం యొక్క లక్ష ్యమని అన్నారు. ఆకాంక్షి ంచడం చాలా సంతోషంగా ఉందని కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టాస్క్ డెవలప్మెంట్ ఇన్చార్జి పనకంటి రాకేష్, సీఈఓ నితిన్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్, ఎంపీ వంశీకృష్ణ, రాజీవ్ త్రివేది రిటైర్డ్ డీజిపి, ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, అంతర్జా తీయ అవార్డు గ్రహీత ఖాజా మొయినుద్దీన్ వివిధ శాఖ అధికారులు రాజకీయ ప్రముఖులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలుస్వీకరించిన భాస్కర్ రావు

**రామగిరి ప్రభాతవార్త:**



కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్‌గా ఇనగంటి భాస్కర్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లుగా ఆడువాల చంద్రయ్య, గుండేటి శ్రీమూర్తి, వరాల నర్సింగం, ఊదరి నరేష్, ముస్కుల వీరలక్ష్మి, జనగామ తార లు కూడా బాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సరం 19 న సింగిల్ విండో పాలక వర్గాలను రద్దు చేసి పర్సన్ ఇంచార్జను నియమించింది. సింగిల్ విండో పాలక వర్గాలకు ప్రభుత్వం పొడిగింపు గడువు ముగియక ముందే రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో తిరిగి పాత పాలక వర్గాలకు బాధ్యతలు అప్పగించాలని కోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు పాత సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు సీ. ఈ. వో తిమ్మరాజు సంతోష్ కుమార్ సమక్షంలో రిజిస్టర్ లో సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. రబీ సీజన్ లో రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేయడం జరుతుందన్నారు. అనంతరం చైర్మన్ బాస్కర్ రావు,వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్లకు సింగిల్ విండో కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు.

## అకాల వర్షం తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుచంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**మంథని ప్రభాతవార్త :**

అకాల వర్షంతో తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయ మంథని మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అకాల వర్షానికి నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ధాన్యం నిల్వలు ఉన్న మార్కెట్ లో ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిరక్ష్యంల్లో, 45 రోజులుగా రైతులు మార్కెట్లో పడిగాపులు కాస్తున్న ఎందుకు కాంటాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించిన కూడా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వదలడం లేదని రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు వలన రైతులు మరింత వెంటనే కాంటాలు ఏర్పాటుచేసి తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని బిజెపి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, రాపర్తి సంతోష్, పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్, పట్టణ జనరల్ సెక్రెటరీలు సామల అశోక్,ఎడ్ల సాగర్, మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు కారంగుల రాజశేఖర్, సీనియర్ నాయకులు బోయిని నారాయణ, వోజ్జల మురళి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామోజు లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, పాల్గొన్నారు.



## సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని మంత్రికి వినతి

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం బుధవారం పేట గ్రామ అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ నిధులు కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించారు. గ్రామంలో బస్ షెల్టర్ నిర్మాణం, వైకుంఠ రథం ఏర్పాటు, పిల్లల కోసం చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్ ఏర్పాటు, తాజ్‌వే నిర్మాణం మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు సి ఎస్ ఆర్ నిధులు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, గ్రామ సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వారివెంట గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, వార్డ్ సభ్యులు కన్నూరి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## అకాల వర్షం.. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

**-రైతుల్లో తీవ్ర ఆందోళన**

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం లో మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడి కొనుగోలు కేంద్రాలలో నీరు నిలిచిపోయింది. దీంతో కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. అరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదన గురయ్యారు. రామగిరి మండలం చందనాపూర్ ,సింగిరెడ్డి పల్లె, సుందిళ్ల, ముస్త్యల, బేగంపేట కల్వచర్ల ,పన్నూరు, రత్నాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఈదుర గాలులతో భారీ వర్షం పడడంతో ధాన్యం తడిసి ముద్దయింది. భారీ వర్షం పడడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు ఆవేదనకు గురయ్యారు, ప్రభుత్వం వెంటనే తడిసినధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని మండల వ్యవసాయ అధికారులు పరిశీలించి రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అమృత కళాశాలు పంపిణీ

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సద్గురు శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు నిరుపేద కుటుంబాలకు అమృత కలశాలు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమాన్ని సత్యసాయి భజన మండలి అధ్యక్షులు నూక రమేష్ వాణి నిర్వ హించి అనంతరం మాట్లాడుతూ సేవ స్ఫూర్తిని అనుసరిస్తూ సమా జంలో నిరుపేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,మోత్కూరి అవినాష్ గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు మర్కొండ సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**-రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:





కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన నిబంధనలతో ధాన్యం కొనుగోళ్లలో కొంత ఆలోచన జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురిలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డులో తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యాన్ని బుధవారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర నిబంధనలతో ధాన్యం కొనుగోలు ఆలస్యం అవుతుండగా,రాష్ట్ర ప్రభుత్వం అట్టి నిబంధనలను సడలించి కొనుగోలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మరో వారం,పది రోజుల్లో మార్కెట్ యార్డ్ లోని ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తామని చేస్తామని అన్నారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.తదుపరి మండలంలోని తుమ్మెనాల గ్రామ మాజీ సర్పంచ్ శెకెల్లి సత్తమ్మ ఇటీవల మరణించగా, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,నాగారం గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చీపిరిశెట్టి రాజేష్,వేముల రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యం

**-అనుగుణంగా నైపుణ్యాల పెంపు టాస్క్ కేంద్రం లక్ష్యం**
**-మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:



యువత నైపుణ్యాభివృద్ధి తోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలను పెంపొందించాలనే లక్ష్యంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మల్టీమీడియా, ఆడియో విజువల్ రంగాల్లో శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా డేటా సెంటర్ సంస్థ సహకారంతో యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంథని వంటి ప్రాంతాలకు పరిశ్రమలను తీసుకురావడం సవాలుతో కూడుకున్నదని, ఇక్కడి యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనిని సాధించడానికి యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు.మన విద్యార్థులకు మంచి అకడమిక్ పరిజ్ఞానం ఉన్నప్పటికీ పరిశ్రమలకు అవసరమైన కొన్ని నైపుణ్యాలలో లోపాలు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించామని తెలిపారు. మంథనిలోని టాస్క్ కేంద్రం కూడా ఇదే విధంగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతలో పెంపొందించి వారికి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుందని వివరించారు.టాస్క్‌లో నమోదు చేసుకుని పలు శిక్షణ కోర్సులు పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీల్లో మంచి వేతనాలతో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఇక్కడ మంచి కంపెనీలు శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జేఎన్టీయూ మంథని ఈ ప్రాంతానికి తీసుకువచ్చిందని, ప్రతి విద్యార్థి భవిష్యత్తు తన బాధ్యతగా భావిస్తున్నానని, క్రమశిక్షణతో శిక్షణ పొందాలని సూచించారు.అలాగే మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందగలరని అన్నారు. గంగాపురిలో రూ.7.3 కోట్ల వ్యయంతో ప్లగ్ అండ్ ప్లే గార్మెంట్స్ యూనిట్‌కు ఈరోజు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇది పూర్తయిన తర్వాత ఒకేసారి 400 మంది మహిళలకు శిక్షణ అందించవచ్చని, ఇది విజయవంతమైతే మరో యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువకుడు కష్టపడే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని, కష్టాలను ఎదుర్కొన్నప్పుడే విజయాలు సాధ్యమవుతాయని గుర్తుంచుకోవాలని సూచించారు. మంథని పట్టణానికి అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో కూడిన శిక్షణ కేంద్రాలను తీసుకురావడమే లక్ష్యంగా టాస్క్ అడ్వాన్స్‌డ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అనేక ఉద్యోగాలు మార్పులకు లోనవుతున్నాయని, మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే యువత తప్పనిసరిగా ఏ ఐ వంటి ఆధునిక నైపుణ్యాలను అభ్యసిస్తూ కొత్త సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, టాస్క్ చైర్మన్ నితిన్ కుమార్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ సంస్థ డైరెక్టర్ రాజీవ్ త్రివేది,ఏఎంసీ చైర్మన్ కె. వెంకన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రభత వార్త కోనరావుపేట:



ఈనెల 10వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ కోరారు. కోనరావుపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 10వ తేదీన హైదరాబాద్ వస్తున్న సందర్భంగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పలు అభివృద్ధి పనులకు హైదరాబాద్కు వస్తున్న సందర్భంగా భారీ జనాన్ని తరలించాలని కార్యకర్తలను కోరారు. సికింద్రాబాద్ లోని పేరేడ్ గ్రౌండ్స్ లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు బిజెపి నాయకులు రాజిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

చందుర్తి / ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అవారి రమేష్, బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటి సభ్యుడు నాగం కుమార్, నాయకులు రవీందర్ రెడ్డి, దశరథం, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## అద్దె గదుల నిర్వాహకులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలి

**-సి.ఐ రాం నర్సింహారెడ్డి**

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రైవేట్ ,ప్రభుత్వ అద్దె గదుల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్వాహణకు సంబంధించి నిబంధనలను పాటించాలని, లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి అన్నారు. ధర్మపురిలో గదులను అతిథులకు అద్దెకు ఇచ్చే లాడ్జ్ నిర్వాహకులతో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గదుల నిర్వాహకులతో సి ఐ మాట్లాడుతూ గదులు అద్దెకు తీసుకునే అతిథుల నుండి తప్పనిసరిగా వారి గుర్తింపు కార్డులను సేకరించి,వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.అలాగే లాడ్జ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,వాటి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.అనుమానస్పద వ్యక్తులకు గదులు అద్దెకు ఇవ్వకూడదని, అలాంటి వారు తారసపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వివరించారు.నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై జీరో టాలరెన్స్

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

పెద్దపల్లి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం,వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అక్రమంగా పశువులను తరలించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ రోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ (వీహెచ్‌పీ యువజన విభాగం),రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, హిందూవాహిని, శ్రీరామ్ సేన,హిందూ యువవాహిని సభ్యులతో పశువుల అక్రమ రవాణా నిరోధంపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పోలీస్ శాఖ చేపడుతున్న చర్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 08 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే రామగుండం పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597, డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలందరూ ప్రశాంతంగా జీవించేలా,సామాజిక సామరస్యాన్ని కాపాడేలా, మూగజీవాల రక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, తాండూర్ సీఐ దేవయ్య,ఆర్ఐ పెద్దన్న,రమేష్, ఎస్ఐలు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో ఆగమైన రైతన్న

**◗భారీ వర్షానికి కొట్టుకుపోయిన వరి దాన్యం**

**◗ రైతుల కళ్ళముందే ఆవిరైన ఆశలు**

మంథని ప్రభాతవార్త:





ఆరు గాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి గత 15 రోజులు నుండి ఎదురుచూసిన రైతన్న మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తన కళ్ళముందే పండించిన పంట నీటి పాలు కావడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. మంథని మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన పంటను విక్రయించడానికి తీసుకురాగా గత 15 రోజులు గా కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిరక్ష ్యం మూలంగా రైతుల పంటను కొనుగోలు చేయలేక పోయారు. దీనితో అకాల వర్షంతో మార్కెట్ యార్డ్ లో నిల్వ ఉన్న వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్ద అయిపోయింది. ఈ సందర్భంగా రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రం నిర్వా హకుల మూలంగానే నష్టపోయామని వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. గత 17 రోజుల నుండి తమ ధాన్యాన్ని కాంటాలు పెట్టకుండా ఇబ్బందులు పెడుతున్నారని సెంటర్ నిర్వాహకులు వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే ధాన్యం కాంటాలు పెడుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పుడు తమ ధాన్యం వర్షానికి కొట్టుకుపోయిందని తమకు న్యాయం ఎవరు చేస్తారని వారు ప్రశ్నించారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మంథని పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఉన్న వారి ధాన్యంతో పాటు మండలంలోని 35 కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి షరతులు లేకుండా సెంటర్ నిర్వాహకులు తక్షణమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# నైపుణ్యంతోనే యువతకు ఉపాధి సాధ్యం

**-మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**-పెద్దపల్లి మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్ర మలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జిల్లా యంత్రాంగం, టాస్క్, ఐటీ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం యువత సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు. గతంలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ నాలెడ్జ్ సెంటర్ల స్థానంలో, ఇప్పుడు పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక యువతకు ఆధునిక సాంకేతికతలో శిక్షణ ఇస్తున్నామన్నారు. కేవలం అకడమిక్ డిగ్రీలు, గోల్డ్ మెడల్స్ ఉన్నంత మాత్రాన ఉద్యోగాలు రావని, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ప్రెజెంటేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని ఆయన హితవు పలికారు.నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేక వేదికలు:యువతను నిపుణులుగా తీర్చిదిద్దేందుకు స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ సెంటర్లు మరియు టాస్క్ సెంటర్లను ప్రభుత్వం బలోపేతం చేసిందని మంత్రి వివరించారు. ఈ రోజు జరిగిన మేళాలో 77 కంపెనీలు పాల్గొని 4 వేల ఖాళీలను ప్రకటించగా, యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఖిడిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణఖి అనే వేదికను తెచ్చిందని, ఇందులో ప్రతి నిరుద్యోగి నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ విప్లవం:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, గ్రూప్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. ప్రైవేట్ రంగంలో కూడా భారీ పెట్టుబడులు వస్తున్నాయని, పెద్దపల్లి యువతకు స్కిల్ యూనివర్సిటీలో శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించే బాధ్యత తనదని ఆయన హామీ ఇచ్చారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి రంగాల్లో వస్తున్న మార్పులను యువత గమనించాలని కోరారు. ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ.. పెద్దపల్లి టాస్క్ సెంటర్ ద్వారా 261 మంది ఎంఎన్సీ కంపెనీల్లో చేరడం సంతోషకరమన్నారు. మహిళల కోసం వీహబ్ ద్వారా బ్రాండింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ఈ మేళాలో 1200 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ అయ్యారని, 647 మందికి నియామక పత్రాలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో అగ్నివీర్, పోలీస్ అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. రామగుండం ప్రాంతంలోని 30 వేల మంది గ్రాడ్యుయేట్ల కోసం అక్కడ కూడా ఒక మెగా జాబ్ మేళా నిర్వహించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం తూకం ఆలస్యం...కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలములోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రక్రియ ఆలస్యమవుతుండ టముతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.పంట కోత పూర్తయ్యి రోజులు గడుస్తున్నప్పటికీ,కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాల లేమి, సిబ్బంది మరియు ధాన్యం తరలించడానికి లారీల కొరత కొట్టచ్చినట్లు కనబడుతుంది.అంతే కాకుండా కొన్ని కేంద్రాల్లో హామాలీల కొరతతో ధాన్యం తూకం వేయడంలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది.ఒక వేల కూలీలు వచ్చిన తూకం వేసిన ధాన్యం సంచులు రెండు మూడు రోజుల తర్వాత సంబంధిత మిల్లుకు నిర్వాహకులు తరలిస్తున్నారు.మిల్లు యజమానులు కావాలని రైతులను ఇబ్బందులకు గురి చేసే అవకాశం ఉంది.ఐ కే పీ ద్వారా నడుస్తున్న 22 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 37 వేల క్వింటాల్ల ధాన్యం మిల్లులకు తరలించినట్లు ఏ పి ఎం కుమారస్వామి తెలిపారు.ధాన్యం తీసుకొచ్చిన రైతులు రోజులు తరబడి కేంద్రాల వద్దే ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.వర్షాలు పడే అవకాశముండటంతో ధాన్యం నాణ్యత దెబ్బతింటుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే తూకం ప్రక్రియ వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల పనితీరును మెరుగుపరచాలని, అవసరమైన సదుపాయాలు కల్పించాలని మండల రైతులు కోరుతున్నారు.



# వస్త్ర పరిశ్రమలకు కోటి చీరల ప్రభుత్వ ఆర్డర్

**ప్రభుత్వ ఆర్డర్ ను గడువులోగా పూర్తి చేయాలి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల బ్యూరో, మే 06, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమలకు ప్రజా ప్రభుత్వం కోటి ఇందిరా మహిళా శక్తి నూతన చీరల ఆర్డర్ ను అందజేసిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. గత ఏడాది 6 కోట్ల 85 లక్షల చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం అందజేసిందని, ఈ ఏడాది రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 130 మ్యాక్స్ సంఘాలతో పాటు కరీంనగర్ జిల్లా గర్షకుర్తి, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, జనగాం, యాదాద్రి జిల్లాలకు కలిపి మొత్తం 7 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చిందని, వీటిలో 95 లక్షల చీరలు (6.3 మీటర్ల పొడవు), 5 లక్షల చీరలు (9 మీటర్ల పొడవు) ఉన్నవి ఆర్డర్ ఇచ్చారని అధికారులు తెలిపారు.రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మొత్తం కోటి చీరల ఆర్డర్ ను అందజేసే కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా.. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన రంగుల చీరలను ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూకోటి మంది మహిళలకు కోటి చీరలు ఇవ్వాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష ్యమని స్పష్టం చేశారు. అలాగే వస్త్ర పరిశ్రమ సంక్షేమం .. ఆర్థిక వృద్ధికి ఈ ఆర్డర్లు ఎంతో మేలు చేస్తాయని వెల్లడించారు. గత ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ పూర్తి చేసిన వస్త్ర పరిశ్రమ బాధ్యులను అభినందించారు.సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తుందని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 25 హెచ్ పీ ల వరకు విస్తరణ, కేటగిరీ మార్పు, ఇతర సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల ఆదేశాల మేరకు ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరిస్తు న్నామని తెలిపారు. అనంతరం హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ మాట్లాడుతూ..వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళాశక్తి చీరలు నాణ్యతతో ఉన్నాయని రానున్న ప్రభుత్వ ఆర్డర్లో కూడా నిబంధనల ప్రకారం నాణ్యతతో తయారు చేయాలని సూచించారు. చీరల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వ లక్ష ్యం వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించడం అలాగే మార్పు తీసుకురావడం ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్థానిక వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళా శక్తి చీరలు పండుగలు, ఇతర కార్యక్రమాల్లో మహిళలు ధరించడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాములు నాయక్, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర రావు, ఏడీ సంతోష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా రమేష్ బాబు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా జి.రమేష్ బాబు బుధ వారం పదవి బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్ కి చెందిన జి.రమేష్ బాబు గోదావరిఖని వన్ టౌన్ సీఐగా బాధ్యతలు నిర్వహించి అనంతరం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సీఐగా, రామగుండం కమిషనరేట్ లో ట్రాఫిక్ సిఐగా, అదేవిధంగా టాస్క్ ఫోర్స్ లో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవైనా సమస్యలు ఉంటే మహిళలు నిర్భయంగా పోలీస్ స్టేషన్ సందర్శించి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ భరోసా కల్పిస్తుందని, మహి ళలు ఎలాంటి సమస్యలున్న పోలీసులకు సమాచారం అందించాలని, ప్రత్య క్షంగా గాని పరోక్షంగా గాని ఎవరైనా ఈ మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



గోపా జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవార గౌడ ముద్దుబిడ్డ కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపా అధ్యక్షులు దుర్గ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్లు అన్ని రంగాలలో ఆర్థికంగా రాజకీయంగా, ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య గౌడ్, కోశాధికారి గుర్రం సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు సత్తయ్య గౌడ్, తిరుమల సదాశివ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గొల్లపల్లి రాజు గౌడ్, కోరుట్ల గోపా అధ్యక్షులు గాడి పల్లి ఆంజనేయులు గౌడ్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సింగం మహేష్ గౌడ్, గంగాధరి రవి గౌడ్, సాయి కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రాజ వర్ధన్ గౌడ్, గంగాధర్ గౌడ్... తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్న కొనుగోలు విషయంలో గత నాలుగు వారాలుగా తీవ్ర జాప్యం జరుగుతుండటంపై ఎమ్మెల్యే సంజయ్ తనిఖీ చేపట్టారు. ఎమ్మెల్యే తమ గోడును రైతులు వెల్లడించుకోగా, కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని మార్క్ ఫెడ్ డీఎంకు ఫోన్ చేసి కోరారు."ఈ ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నానని, రైతులకు పెట్టుబడి సాయం, సకాలంలో యూరియా ఇవ్వలేరుని, రైతు అప్పులు చేసి పంట పండిస్తే, దాన్ని కొనకపోతే ఎలా?" అని ప్రశ్నించారు.మీడియా మేనేజ్మెంట్ వదిలి గ్రౌండ్ లోకి వచ్చి రైతుల సమస్యలు తెలుసుకోండి" అంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ లో నిల్వ ఉన్న మొక్కజొన్న తడిసిపోతుందనే ఆందోళన వ్యక్తం చేయగా,వెంటనే కొనుగోలు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున నష్టాలు వాటిల్లే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

# రైతులకు అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా కోరుట్ల మండలంలోని పైడిమడుగు రైతు వేదికలో బుధవారం సహకార శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు. వరి ధాన్య కొను గోలు, మక్కల కొనుగోలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించే ఎస్ ఏ ఓ, ఎల్ టి స్వల్ప కారక మరియు దీర్ఘకాలిక రుణాలు, బంగారు ఆ భరణములపై, వాహనా రుణాలు, వ్యవసాయ శాఖ, ఉధ్యన వన శాఖ లపై అధికారులు వివరించారు. సహకార శాఖ అధికారులు ఎండి అసాద్, అసిస్టెంట్ రిజిస్టర్ ఏం శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ ఎండి నిజాముద్దీన్, వ్యవసాయ శాఖ, ఉధ్యన వాన శాఖ అధికారులు, సంఘ కార్యదర్శి రాజేందర్, సిబ్బంది ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రైతులు పాల్గొన్నారు.




# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత

మేడిపెల్లి/భీమారం, ప్రభాతవార్త :



మండలంలోని కల్యాకోట , కొండాపూర్, భీమారం మండల కేంద్రం తో పాటు భీమారం మండలం మన్నెగూడెం, లింగం పేట, గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ బిఎస్. లత ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు.ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వెలమ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జువ్వాడి నియామకం పట్ల కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

# బీడీ టేకేదారుల కమిషన్ పెంపు యజమానులతో చర్చలు సఫలం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



వివిధ బీడీ పరిశ్రమలలో బీడీలు చేయించి సరఫరా చేసే బీడి టేకదారులకు కమిషన్ పెంచుతూ ఒప్పందం కుదిరిందని తెలంగాణ రాష్ట్ర బీడీ టేకదారుల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుతారి రాములు, బి గోవర్ధన్, ఎండి ముక్రములు తెలిపారు. మంగళవారం కామారెడ్డి జిల్లాలోని హోటల్ పర్నిక ప్యాలెస్ లో తెలంగాణ రాష్ట్ర బీడీ మేనిఫ్యాక్చర్ అసోసియేషన్ బీడీ టేకదారుల సంఘం ప్రతినిధులకు సుదీర్ఘంగా చర్చలు జరిపి, ఈ చర్చలలో బీడీ తెగదారుల డిపాజిట్, జీవిత బీమా తునికాకు తదితర సమస్యలపై కమిటీ వేసి పరిష్కరించుటకు నిర్ణయం జరిగిందన్నారు. గతంలో ఉన్న బీడీ కమిషన్ 22 రూపాయల 60 పైసలు ఉండగా పలు విధాలుగా చర్చించి రూ. 6 పెంపుతో 28 రూపాల 60 పైసలు చెల్లించుటకు ఒప్పందం కుదిరిందన్నారు. ఈ చర్చలలో బీడీ యజమానుల రాష్ట్ర సంఘం ప్రతినిధులు, రాష్ట్ర అధ్యక్షులు హితేంద్ర భాయ్, ఉపాధ్యాయ ధర్మేంద్ర, గాంధీ రామన్ భాయ్, రస్మిక్ భాయ్, పటేల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని ప్రతి ఒక్కరూ సొంతింటి నిర్మాణం చేపట్టుకోవాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ వసంత అన్నారు. ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం ద్వారా కోరుట్ల పట్టణ 14వ వార్డు చెందిన గుండేటి మేఘన రమేష్, 13 వ వార్డు కు చెందిన బైరి శారద గంగాధర్, 18 వ వార్డుకు చెందిన దాసరి లక్ష్మి లు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టుకొని బుధవారం ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివృద్ధి సంక్షేమమే దేహంగా అహర్నిశల కృషి చేస్తుందని, అందులో భాగంగానే ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేంజర్ల కౌన్సిలర్ కళ్యాణి, నాయకులు దండవేణి వెంకటేష్, రహీం, ధనని, లక్ష్మణ్, రహీం, నూతన ఇందిర మా ఇంటి గృహప్రవేశ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కాటన్ టవల్స్ పంపిణీ

## మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కమిషనర్ శ్రీనివాసరావు లు పారిశుద్ధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను, ఎండ దెబ్బ తగలకుండా ఉండటానికి నెత్తికి ఎండ తగలకుండా ఉండేందుకు కాటన్ టవల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంతా గంగాధర్, కమిషనర్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పారిశుద్ధ్య కార్మికులు వాటర్ సప్లై ఎలక్ట్రికల్ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# జువ్వాడి నర్సింగరావుకు శుభాకాంక్షలు

కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు మెట్పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, శంకర్, జమున, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు



## వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి, కలెక్టర్ స్నేహ శబరిష్

*గంగారం మే 06 ప్రభాతవార్త*

వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు,అందించాలని,ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు,బుధవారం జిల్లా కలెక్టర్ గంగారం , మండలం లో విస్తృతంగా పర్యటించారు,గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల స్టాక్, సిబ్బంది హాజరు,రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి అందిస్తున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు,ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్, వారిగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వేసవి తీవ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని, ఓ ఆర్ ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు, లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘ పెట్టి గమనిస్తూ ఉండాలని, హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని, షెడ్యూలు ప్రకారం వైద్య సేవలను కొనసాగించాలని అన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం కొనుగోలు చేసి వెంటవెంటనే తరలించాలని, ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్, చైర్స్ వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్ల లో రైతులను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు, ఏదైనా అత్యవసర పరిస్థితులు ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 7995050789 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు,ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, తహసిల్దార్లు, బాలకిషన్, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపాలి

### జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*

మండలంలో ప్రవహిస్తున్న పాకాల వాగు నుండి ఎత్తిపోతల ద్వారా సీతానాగారం శివారులోని భీమునిపాదం చెరువు, మర్రిమిట్ట శివారులోని చంద్రుని చెరువులను నింపే విధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ ఇరిగేషన్‌శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో వారికి సాగు, తాగు నీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. మండలంలో బుధవారం పర్యటించిన ఆయన తొలుత స్థానిక తహసిల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఐబి, రెవెన్యూ, అటవీ అధికారులతో కలిసి స్వయంగా లైన్‌తండా, సీతానాగారం ప్రాంతాలతో పాటు పాకాల వాగుపై అసంపూర్తి నిర్మాణంతో నిలిచిపోయి ఉన్న పొనుగోడు కట్టును, మచ్చర్ల శివారులోని గండిచెరువును హుసేన్‌నాయక్ పరిశీలించారు. భీమునిపాదం, చంద్రుని చెరువు, గండి చెరువులు నిండేందుకు ప్రస్తుతం వరదనీరు అందుతున్న తీరును ఐబి అధికారులు మ్యాప్‌ల ద్వారా ఆయనకు వివరించారు. అదే విధంగా సీతానాగారం శివారులో ఇప్పటి వరకు పట్టాలు జారీ కాకుండా ఉన్న గిరిజన, గిరిజనేతర రైతుల భూములను కూడా ఆయన పరిశీలించారు. గూడూరు తహసిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రధానంగా ఐబి, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖలకు సంబంధించి పలు అంశాలపై హుసేన్‌నాయక్ సమీక్ష నిర్వహించారు. మండలంలోని చెరువులు, కుంటల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టే విధంగా ఐబి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, వర్షాకాలం ప్రారంభానికల్లా ఈ పనులు పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా మండలంలోని పలు తండాల్లో ఇప్పటి వరకు తాగు నీరు వాటర్ ట్యాంకులకు ఎక్కడం లేదని గిరిజనతండాల వాసులు ఆరోపిస్తున్నారని, భగీరథ అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించి తాగునీటి సరఫరా తీరుపై పరిశీలన చేపట్టి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భగీరథ నీరు వృధా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీతానాగారం, లైన్‌తండా శివారులోని భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులు తమ పేర్లపై పట్టాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. తమకు చెందిన వ్యవసాయభూములన్నీ 2014కు ముందు రెవెన్యూ రికార్డులలో తమ పేర్లపైనే ఉండేదని, ఆ తర్వాత వాటిని పట్టా కాలం నుండి తొలిగించి కాస్తు కాలంలో చేర్చారని, దీంతో ప్రభుత్వ పరంగా అందే లబ్ధిని తాము పొందలేకపోతున్నామని తెలిపారు. దీనిపై సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ కృష్ణవేణి, తహసిల్దార్ నాగభవానిలతో మాట్లాడిన హుసేన్‌నాయక్ గిరిజన రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా గూడూరు శివారులోని బొమ్మాయికుంట అభివృద్ధి పనులను మంజూరు చేయించాలని దాని ఆయకట్టు రైతులు హుసేన్‌నాయక్‌కు విజ్ఞాపనపత్రం అందజేసారు. పాకాల వాగుపై అసంపూర్తిగా ఉన్న పొనుగోడు కట్టు పునరుద్ధరణకు చర్యలు చేపట్టి గూడూరు, ఏపూరు, దామరవంచ ప్రాంతాల్లోని చెరువులకు సాగునీరు అందించే విధంగా కాలువల నిర్మాణం చేపట్టాలని మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపిడిఓ సత్యనారాయణ, ఐబి, మిషన్‌భగీరథ, అటవీశాఖ అధికారులతో పాటు మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## బొల్లెపెల్లిలో హనుమాన్ శోభాయాత్ర

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో బుధవారం అక్కడి హనుమాన్ దీక్షా స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈమేరకు ఆంజనేయస్వామి విగ్రహంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. శ్రీరామ, ఆంజనేయ భక్తి పాటల మధ్య నృత్యాలు చేస్తూ, కాషాయ కుంకుమలు చల్లుకుంటూ భక్తి ప్రపత్తుల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు హనుమాన్ గురుస్వాములతో పాటు దీక్షా స్వాములు పాల్గొన్నారు.



## వసంతోత్సవం తో ముగిసిన మల్లూరు బహ్మోత్సవాలు.

*మంగపేట మే6, ప్రభాతవార్త.*

మంగపేట మండలంలో ని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు 10రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. 27నుండి 6వ తేది వరకు జరిగిన బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు బుధవారం ఉదయం 10గంటలకు వసంతోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు అమరవాది మూరళీకృష్ణమా చార్యుల బృందం దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్‌కమిటీసభ్యులు .దేవస్థానం అర్చకులు .సిబ్బంది.భక్తులు పాల్గొన్నారు.



## భక్తి వాతావరణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో ఉన్న శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ఈ దేవస్థానం ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది. ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి, కార్తీకమాసం, శ్రావణమాసం వంటి పర్వదినాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. సమీప గ్రామాల భక్తులు కూడా ఈ ఆలయాన్ని దర్శించేందుకు తరలివస్తుంటారు.ఆలయ ప్రాంగణం విశాలంగా ఉండి, భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా సౌకర్యాలు కల్పించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపనతో ఆలయ మహిమ మరింత పెరిగిందని గ్రామస్థులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఉపసర్పంచ్ వినోద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మనుపాటి పరశురాములు, సోయినేని కర్ణాకర్, వంగపల్లి మల్లేశం, రోమాల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా భక్తి, ఉత్సాహ వాతావరణం నెలకొంది.

## ఏకలవ్య పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాత వార్త కోనరావుపేట



మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రవేశ దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ సూరజ్ యాదవ్ అన్నారు ఈ నెల 6 నుంచి 15 వరకు ఇంటర్ మీడియట్ విద్యార్థులు ఎంపీసీ బైపిసి సి ఈ సి కోర్సుల కోసం పాఠశాలలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని బుధవారం ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్య ఆవాస పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనము సిబిఎస్ సిలబస్ స్మార్ట్ క్లాసులో లో విద్యార్థులకు బోధిస్తామని అన్నారు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రభాత వార్త కోనరావుపేట:

ఈనెల 10వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ కోరారు. కోనరావుపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 10వ తేదీన హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పలు అభివృద్ధి పనులకు హైదరాబాద్కు వస్తున్న సందర్భంగా భారీ జనాన్ని తరలించాలని కార్యకర్తలను కోరారు. సికింద్రాబాద్ లోని పేరేడ్ గ్రౌండ్స్ లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు బిజెపి నాయకులు రాజిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని దాచారం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వార్డు సభ్యులు మారవేణి దివ్య శ్రీశైలం 250 మజ్జిగ ప్యాకెట్లను బుధవారం పని ప్రదేశములో అందజేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు చలదనం కొరకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున కూలీలు తగు జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ నుండి అప్ శమనం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలోఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి మరియు గజ్జల రాజమల్లు,బర్ల భాను,బర్ల మల్లయ్య, శ్రీరాముల రవి తదితరులు పాల్గొన్నారు

## పేదింటి బిడ్డ వివాహానికి టేకు మంచాల వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని నర్సక్కపేట గ్రామానికి చెందిన పేద కుటుంబమైన రాగటీ దేవమ్మ రాజయ్యల కుమార్తె మమత చంద్ర శేఖర్ వివాహానికి బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి బుధవారం టేకు మంచాలు అందించారు.దాదాపు మంచాలు10 వేల రూపాయల విలువ గల వస్తువులను నవ వధూవరులకు అందించారు.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం తిరుపతి,ఉపసర్పంచ్ గొర్రె నరేష్,మధు,తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి,అనంద్ స్వామి,రవీందర్,సదానందం,వెంకటేశం ఉన్నారు.

## మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.జిల్లాలో మహిళల భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమల్లో మహిళల పై జరిగే లైంగిక వేధింపుల నివారణ,పని ప్రదేశాల్లో మహిళల భద్రతా చర్యలు,మహిళ చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల పరిధిలోని తడూర్, గోపాల్రావుపల్లి,లక్ష్మీపూర్,గ్రామాల్లో ఉపాధి హామీ పనికి వెళ్లే మహిళకు అవగాహన కల్పించి,వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని షీ టీమ్ అధికారులు మహిళలకు సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఏప్రిల్ నెలలో జిల్లాలో వేధింపులకు పాల్పడిన వారిపై 04 నీ।లిఖ్బి, 02 పెట్టి కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐలు ప్రమీల,రవి, సిబ్బంది శ్రీలత,శ్రీనివాస్‌తో పాటు మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎస్సై ఉపేందర్ చారి



..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఎల్లమ్మ సిద్ధోగ జాతర మహోత్సవానికి హాజరై ఎల్లమ్మ తల్లిని తంగళ్ళపల్లి ఎస్సై ఉపేందర్ చారి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు టోనీ,మునిగెల రాజు,మండల కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి,అమ్మవారిని దర్శించుకున్నారు

## ఘనంగా శ్రీ మడేలేశ్వర విగ్రహ ప్రతిష్ట

గంభీరావుపేట, ప్రభాతవార్త



:గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ మడలేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. రజక సంఘం ఆధ్వర్యంలో వేద పండితులు నాగరాజ్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన కార్యక్రమంలో స్వామివారికి బోనాలు, కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ఓడిబియ్యము కట్న కానుకలు సమర్పించుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు లతోపాటు పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రజక కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## ఐకెపి కొనుగోలు కేంద్రాలను అకస్మితనికి

రాయపర్తి ప్రభాతవార్త మే 6



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్వాహకులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. రాయపర్తి పిఎసిఎస్ పేర్కవేడు ఐకేపీ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా బుధవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఆలస్యం లేకుండా ఏరోజు ఆరోజు తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలన్నారు. ఆ వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. ఏమైనా సమస్య వస్తే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని రైతులకు ఇబ్బంది కలిగేంతవరకు చూడకూడదు అన్నారు ..వేసవి ఎండల నేపథ్యంలో నిర్వాహకులు రైతులు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం జి సంధ్యారాణి, డీఎస్ఓ కిష్టయ్య, తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, డీటీ గడ్డం మధుసూదన్, సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి, ఉప సర్పంచ్ రమేష్ ,ఆర్ ఐ చంద్రమోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## మద్యం మహమ్మారిపై సమరశంఖం

:కమలాపూర్,ఉప్పల్‌లో బెల్ట్ షాపులు బంద్

రెండు పంచాయతీల ఏకగ్రీవ తీర్మానం

అక్రమ విక్రయాలపై 10000 జరిమానా

సమాచారం ఇస్తే రూ.2 వేల రివార్డు

సర్పంచ్ పబ్బు సతీష్

కమలాపూర్: ప్రభాతవార్త. కమలాపూర్:

మద్యం అక్రమ విక్రయాలతో అల్లాడుతున్న గ్రామాలకు ఊరట కలిగించే నిర్ణయాలు వెలువడ్డాయి. కమలాపూర్ మండల కేంద్రంతో పాటు ఉప్పల్ గ్రామంలోనూ బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని ఆయా గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ఏకగ్రీవంగా తీర్మానించాయి.కమలాపూర్‌లో 15 నుంచి బంద్ అమలు: గత వారం జరిగిన జనరల్ బాడీ సమావేశ తీర్మానం మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి కమలాపూర్‌లో బెల్ట్ షాపులు బంద్ కానున్నాయని సర్పంచ్ పబ్బు సతీష్ వెల్లడించారు. 14వ తేదీలోగా నిర్వాహకులు నిల్వ ఉన్న మద్యాన్ని విక్రయించుకోవాలని, ఆ తర్వాత గౌరవప్రదమైన ప్రత్యామ్నాయ ఉపాధి చూసంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. “మా పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన నిర్ణయం ఇది“ అని మహిళలు సంబరపడుతున్నారు

# ధాన్యం కొనుగోళ్లు, తరలింపు వేగంగా పూర్తి చేయాలి

.ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తరలించాలి

ప్రత్యామ్నాయంగా వాహనాలు సమకూర్చాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపు వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులు, లారీల ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం సేకరణ చేస్తున్నామని వెల్లడించారు. నెమ్మదిగా అన్ లోడ్ చేస్తున్న రైస్ మిల్లులలకు నోటీసులు జారీ చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న హమాలీలకు అదనంగా తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కొనుగోళ్లలో వేగం పెంచాలని, ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ గోదాముల్లో ధాన్యం దిగుమతికి ఏర్పాట్లు తెలిపారు. లారీల కొరత లేకుండా చూడాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. రవాణా కొరత లేకుండా వ్యాన్లు, ట్రాక్టర్లు ఉపయోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. మిల్లులకు దగ్గరగా ఉన్న కొనుగోలు కేంద్రాలకు ట్రాక్టర్ లతో రవాణా చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు



# మద్యం మహమ్మారిపై సమరశంఖం:

## కమలాపూర్,ఉప్పల్‌లో బెల్ట్ షాపులు బంద్..

## రెండు పంచాయతీల ఏకగ్రీవ తీర్మానం..

## అక్రమ విక్రయాలపై 10000 జరిమానా...

## సమాచారం ఇస్తే రూ.2 వేల రివార్డు.

## సర్పంచ్ పబ్బు సతీష్.

*.కమలాపూర్: ప్రభాతవార్త.*

మద్యం అక్రమ విక్రయాలతో అల్లాడుతున్న గ్రామాలకు ఊరట కలిగించే నిర్ణయాలు వెలువడ్డాయి. కమలాపూర్ మండల కేంద్రంతో పాటు ఉప్పల్ గ్రామంలోనూ బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని ఆయా గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ఏకగ్రీవంగా తీర్మానించాయి.

**కమలాపూర్‌లో 15 నుంచి బంద్ అమలు:**

గత వారం జరిగిన జనరల్ బాడీ సమావేశ తీర్మానం మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి కమలాపూర్‌లో బెల్ట్ షాపులు బంద్ కానున్నాయని సర్పంచ్ పబ్బు సతీష్ వెల్లడించారు. 14వ తేదీలోగా నిర్వాహకులు నిల్వ ఉన్న మద్యాన్ని విక్రయించుకోవాలని, ఆ తర్వాత గౌరవప్రదమైన ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకోవాలని సూచించారు. 15 తర్వాత అక్రమంగా విక్రయిస్తే రూ.10,000 జరిమానా విధిస్తామని, సమాచారం ఇచ్చిన వారికి రూ.2,000 రివార్డు ఇస్తామని ప్రకటించారు.

**ఉప్పల్‌లోనూ ఉక్కుపాదం:**

20.04.2026న జరిగిన ఉప్పల్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. లైసెన్స్ ఉన్న మద్యం షాపులో తప్ప ఎక్కడా అక్రమంగా విక్రయించరాదని స్పష్టం చేశారు. ఉల్లంఘిస్తే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, నిర్వాహకులపై ఎక్సైజ్, పోలీస్ శాఖలకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

**పంచాయతీల ఆవేదన:**

"బెల్ట్ షాపుల వల్ల యువత చెడు వ్యసనాలకు బానిసలవుతోంది. సమయపాలన లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మడం వల్ల కుటుంబ కలహాలు పెరిగి, మహిళలకు రక్షణ కరువవుతోంది. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది" అని ఇరు గ్రామాల పాలకవర్గాలు ఆవేదన వ్యక్తం చేశాయి. "ప్రశాంత గ్రామాల నిర్మాణం, భావితరాల భవిష్యత్తు రక్షణ కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం. గ్రామం బాగు కోసం, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయానికి బెల్ట్ షాపుల నిర్వాహకులు, లైసెన్స్ బ్రాండీ షాపుల యజమానులు, గ్రామ ప్రజలంతా సంపూర్ణంగా సహకరించాలి" అని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, ఉప్పల్ పాలకవర్గం విజ్ఞప్తి చేశారు. మద్యం రహిత సమాజ నిర్మాణం దిశగా పంచాయతీలు తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయంపై మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మా పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన నిర్ణయం ఇది" అని వ ం ఎ ి ా ళ ˊ ల ం సంబరపడుతున్నారు.


గ్రామపంచాయతి కార్యాలయము, ఉప్పల్



## వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన..

*జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:*

జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వ్యవసాయ మార్కెట్ కమిటి, జమ్మికుంట కాటన్ మార్కెట్ లో బుధవారం యార్డు నందు రైతు వారోత్సవాలు నిర్వహించారు. రైతు వారోత్సవంలో భాగముగా "వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు" అనే అంశములపై రైతులకు మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతులకు కావాలసిన అన్ని సౌకర్య, సదుపాయాలు మార్కెట్లో కల్పించబడినవన్నారు. రైతులు పండించిన తమ పంటలకు మంచి గిట్టుబాటు ధరలు అందిస్తామని, రైతులు నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి తమ సరుకులను అమ్ముకోవలన్నారు. రైతులు వారి సరుకులను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డ్ కు వచ్చు క్రమంలో, మార్కెట్లో అమ్ముకొని ఇంటికి వెళుతున్న క్రమంలో ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగినచో రైతు చనిపోతే రూ. ఒక (1) లక్ష, శాశ్వత అంగవైకల్యం అయితే రూ.75 వేల తాత్కాలిక అంగవైకల్యం జరిగినట్లయితే రూ. 25 వేల బీమా సౌకర్యం మార్కెట్ కమిటి ద్వారా అందించబడునని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎన్. రాజా, వైస్ ఛైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, సభ్యులు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్, రాజేశ్వర రావు, సదానందం, సురేష్, దీక్షి త్, శ్రీనివాస్ రెడ్డి, రషీద్ పాషా, తిరుపతి, శ్యామ్ కుమార్, శ్రీనివాస్, కేడిసిసి బ్యాంక్ సిబ్బంది, సహకార బ్యాంక్ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది, వ్యాపారస్తులు, హమాలీ, దాడువై కార్మికులు, ఆడకూలీలు, రైతు ప్రతినిధులు, మీడియా మిత్రులు మార్కెట్ సిబ్బంది వందలాది మంది రైతులు పాల్గొన్నారు.



## వావిలాల శివారులో మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

*జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:*

జమ్మికుంట మండలం వావిలాల గ్రామ శివారులో షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదవశాత్తు 50ఎకరాల్లో మొక్కజొన్న పంట అగ్నికి హావుతయిందనీ, పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జమ్మికుంట మండలం వావిలాలలో అగ్ని ప్రమాదానికి గురైన మొక్కజొన్న పంటను సాయంత్రం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి భరోసా ఇచ్చారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతి కి వచ్చిందని సంబరపడే లోపే ఇక్కడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. విద్యుత్ అధికారుల నిరక్ష ్యం, ట్రాన్స్ఫార్మర్ లోప భూయిష్ట నిర్వహణ వల్ల అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 50 ఎకరాల్లో రైతులు, కౌలు రైతులు పంట నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట పూర్తిగా బుగ్గిపాలైందని , ఇక్కడి రైతులకు కోలుకో లేని దెబ్బ ఏర్పడిందన్నారు. ముఖ్యంగా విద్యుత్ అధికారుల నిరక్ష ్యం కారణంగా గత రెండు మూడు పర్యాయలు ఇక్కడి ప్రాంతంలో ఇలాగే అగ్ని ప్రమాదాలు సంభవించి పంట నష్టపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రతి ఏటా ఇలాంటి అగ్ని ప్రమాదాలు సంభవించడం సర్వసాధారణమైపోయిందన్నారు. అధికారుల నిరక్ష ్యం కారణంగా రైతులు బలయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, విద్యుత్ అధికారుల నిరక్ష ్యం వల్ల జరిగిన ఈ ప్రమాదానికి విద్యుత్ శాఖ కూడా బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దొంతర రమేష్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కంకణాల స్వరూప రాణి, రమణారెడ్డి, కెవిడె కుమారస్వామి, మెరుగు శ్రీనివాస్, లింగమూర్తి, పుల్లూరు ఈశ్వర్, శ్రీధర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు



## సింగిల్ విండో చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన పొనగంటి సంపత్ ను సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ గా తిరిగి పొనగంటి సంపత్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్



తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు శాలువ కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాతపాలకవర్గాలే తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించాలని హైకోర్టు ఆదేశించడంతో అధికారులు పాత పాలకవర్గాలతో ప్రమాణస్వీకారాలు చేయించారు.ఇందులో భాగంగా జమ్మికుంట సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గా పొనగంటి సంపత్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. వారితోపాటు వైస్ చైర్మన్ గా తిరుపతి రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, జమ్మికుంట పిఎసిఎస్ సీఈవో రవి, సొసైటీ సిబ్బంది, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## సెన్సెస్ వ్యక్తిగతంగా నమోదు చేసుకోవచ్చు..

### మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి

*జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న జనాభా నమోదు వ్యక్తిగతంగా నమోదు చేసుకొనే వారు ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన 202627 జనాభా నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేది నుండి ఎన్యూమరేట్లు మీ ఇంటికి వచ్చి జనాభా గణన నమోదు చేస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సెన్సెస్ వివరాలలో పొందుపర్చిన ప్రతి అంశాన్ని నింపి, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం పూర్తి చేస్తారన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ సర్వే పూర్తి కావడానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రనిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు..



## ఈత సరదా.. బాలుడి ప్రాణం తీసింది..

*కొణిజర్ల మే 06ప్రభాత వార్త :*

సరదా కోసం ఈతకు వెళ్లి ఓ బాలుడి ప్రాణం బలితీసుకున్న అంతులేని విషాద ఘటన కొణిజర్ల మండలంలో బుధవారం నాడు చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..వైరా మండలం, గొల్లపూడి గ్రామానికి చెందిన బాల్ది వెంకటేశ్వర్లు..కుమారుడు బాల్ది అరవింద్ (వయసు 13) తన నాయనమ్మ కౌసల్య తో కలిసి కొణిజర్ల మండల పరిధిలో గల చిన్నగోపతి గ్రామంలో వివాహ వేడుకలకు హాజరైనారు. అనంతరం గ్రామానికి చెందిన కొందరు స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు సరదాగా గ్రామ శివారులో గల బావిలో అందరితో కలిసి అరవింద్ ఈత రాకపోయినా కూడా బావిలో దిగగా అది లోతుగా ఉండడంతో మునిగి ఊపిరాడకపోవడంతో గమనించిన తోటి స్నేహితులు ఒక్కసారిగా భయంతో కేకలు వేస్తూ చుట్టుప్రక్కల వారిని పిలిచేలోపే..మృత్యువు కబాలించుకు పోయింది. అనంతరం స్థానికులు బయటకు తీసి కుటుంబ సభ్యులకు , పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు బంధువులు విగతజీవిగా చనిపోయి ఉన్న తన కొడుకు మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించిన తీరుతో పెళ్లి సంబరాలతో కలకలలాడుతున్న ఆ గ్రామమే శోక సంద్రంలో మునిగి అంతులేని విషదాన్ని నింపింది .మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ సూరజ్ కేసు నమోదు చేసి. మృత దేహాన్ని శవ పంచనామా నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించడం జరిగింది.